RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక


నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :335 సోమవారం, ఏప్రిల్ 13 , 2026, పేజీలు -20 వెల :5/-

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల..
# అమ్మాయిలదే హవా!






**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

లక్షలాది మంది విద్యార్థుల ఉత్కంఠకు తెరపడింది. తెలంగాణ ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండియర్ వార్షిక పరీక్షల ఫలితాలు–2026 విడుదలయ్యాయి. హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంబంధాల సలహాదారు కె. కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఈ ఫలితాల్లో ఇంటర్ ఫస్టియర్‌లో 66.20 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, - మిగతా2లో

# ప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే కన్నుమూత

## ప్రముఖ గాయని ఆశా భోంస్లే మృతి పై సీఎం రేవంత్ విచారం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

ప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే (92) తుది శ్వాస విడిచారు. శనివారం సాయంత్రం ఆమె అస్వస్థతకు లోనయ్యారు. ఛాతిలో ఇన్ఫెక్షన్ సోకడంతో ఆమెను ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చేర్పించగా ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆమె కుమారుడు ఆనంద్ భోంస్లే ధ్రువీకరించారు. తన తల్లి అంత్యక్రియలను సోమవారం సాయంత్రం ముంబైలోని శివాజీ పార్క్‌లో నిర్వహిస్తామని చెప్పారు. 1933 లో జన్మించిన ఆశా భోంస్లే పదేళ్ల వయసులో ఒక మరాఠీ సినిమాలో తొలి పాటను పాడారు. ఆ తరువాత దాదాపు ఎనిమిది దశాబ్దాల పాటు తన అద్భుత గాత్రంతో సంగీత ప్రియులను అలరించారు. 2023 లో తన 90వ పుట్టిన రోజు సందర్భంగా దుబాయ్‌లో లైవ్ కార్యక్రమంలో ఏకంగా మూడు గంటల పాటు పాడి అభిమానులను ఆశ్చర్యంలో ముంచెత్తారు. సంగీత ప్రపంచంలో ఎనలేని ప్రతిభ కనబరిచిన ఆమె పద్మ విభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డులతో పాటు అనేక ఇతర సత్కారాలను అందుకున్నారు. ఆశా భోంస్లే మృతిపై వివిధ రంగాల ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖ గాయని ఆశా భోంస్లే మరణంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆదివారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో 'ఆశా భోంస్లే మరణం దేశంలోని సాంస్కృతిక,కళారంగాలకు తీరని లోటు. భారతీయ సంగీత - మిగతా2లో

# చైనాకు ట్రంప్ 'సీరియస్' వార్నింగ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాకు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్‌కు రహస్యంగా ఆయుధాలు సరఫరా చేయడాన్ని వెంటనే ఆపకపోతే, భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. "మా శత్రువులకు మీరు ఆయుధాలు ఇస్తే, మేం మిమ్మల్ని వదిలి - మిగతా2లో

## చర్చలు విఫలం.. ఏం జరగబోతోందనే
# టెన్షన్ లో పశ్చిమాసియా



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన సుదీర్ఘ శాంతి చర్చలు విఫలమయ్యాయి. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ స్పీకర్ ఘాలిబాఫ్ బృందాల మధ్య 21 గంటల పాటు చర్చలు జరిగాయి. అయితే, ఎలాంటి ఒప్పందం - మిగతా2లో

## రాష్ట్రంలో కాంగ్రెస్ 'దోచుకో-దాచుకో'
# పథకం నడిపిస్తోంది



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 'దోచుకో–దాచుకో' అనే కొత్త పథకాన్ని ప్రారంభించిందని, ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల వరకు అందరూ అవినీతి, దోపిడీకి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంచిర్యాల జిల్లా కేంద్రం - మిగతా2లో

## తెలుగు రాష్ట్రాల్లో గిరిజన సంక్షేమం
# పై కేంద్రం ప్రశంసలు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గిరిజన సంక్షేమ పథకాల అమలు, ఐటీడీఏల పనితీరును కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ డైరెక్టర్ డాక్టర్ వర్నాలి డేకా ప్రశంసించారు. ఇక్కడ అమలవుతున్న ఉత్తమ విధానాలను దేశవ్యాప్తంగా వర్తింప జేసే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఇందుకోసం మే నెలలో జాతీయ స్థాయి కార్యశాల నిర్వహించబోతున్నట్లు ఆమె - మిగతా4లో

## 2029లోపే మహిళా రిజర్వేషన్లు.. మద్దతు కోరుతూ
# పార్టీలకు ప్రధాని మోదీ లేఖ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

చట్టసభల్లో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లు కల్పించే "నారీశక్తి వందన్ అధినియం" (మహిళా రిజర్వేషన్ బిల్లు) అమలు దిశగా ప్రధాని నరేంద్ర మోదీ కీలక ముందడుగు వేశారు. 2029 సార్వత్రిక ఎన్నికలలోపే మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు వీలుగా, ఈ బిల్లుకు ఏకగ్రీవంగా - మిగతా2లో

# కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పరిశ్రమలు వస్తున్నాయి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

కాళేశ్వరం ప్రాజెక్టు రావడం వల్లే సిద్దిపేట జిల్లాకు పరిశ్రమలు వస్తున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ఈ ప్రాంతానికి ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ వచ్చినా, బయోగ్యాస్ ప్లాంట్ వచ్చినా రెండింటికీ కాళేశ్వరంప్రాజెక్టే కారణమని చెప్పారు. నంగునూరు మండలం నర్మెట్టలో రూ. 700 కోట్లతో చేపట్టిన జూనో జుల్ ప్రైవేట్ కంపెనీ సీపీజీప్రాజెక్టు పనులకు మంత్రిదుద్దిళ్ల శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు. - మిగతా2లో

## అమీన్‌పూర్ తండాలో కూల్చివేతల
# పై స్టేటస్ కో




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ తండాలోని సర్వే నెంబర్ 119లో ఇతర శాఖల అధికారుల సాయంతో హైడ్రా చేపడుతున్న కూల్చివేతల పై హైకోర్టు స్టేటస్ కో - మిగతా2లో

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనుల పై
# ప్రభుత్వం శరవేగంగా చర్యలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులపై తమ ప్రభుత్వం శరవేగంగా చర్యలు చేపట్టిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. - మిగతా2లో

## చైనాకు ట్రంప్ 'సీరియస్' వార్నింగ్

-మొదటిపేజీ తరువాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాకు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్‌కు రహస్యంగా ఆయుధాలు సరఫరా చేయడాన్ని వెంటనే ఆపకపోతే, భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. "మా శత్రువులకు మీరు ఆయుధాలు ఇస్తే, మేం మిమ్మల్ని వదిలిపెట్టబోం" అని ట్రంప్ ఘాటుగా హెచ్చరించారు. హార్మూజ్ జలసంధి గుండా చమురు రవాణాను అడ్డుకోవాలన్న ఇరాన్ ప్రయత్నాలకు సహకరించే దేశాలపైనా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని ఆయన సంకేతాలిచ్చారు. ఇరాన్‌తో సంబంధాలు కొనసాగించే చైనా కంపెనీలపై ఆర్థిక ఆంక్షలు విధించడంతో పాటు, అంతర్జాతీయ బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి బహిష్కరిస్తామని కూడా ట్రంప్ హెచ్చరించారు. కాల్పుల విరమణ అమలులో ఉన్న సమయంలో ఇరాన్ కు చైనా సైనిక సహకారం అందించడం తమ బలగాలకు ముప్పుగా పరిణమించనుందని అమెరికా భావిస్తోంది. అయితే, ట్రంప్ ఆరోపణలను చైనా తీవ్రంగా ఖండించింది. తమ పై నిరాధార నిందలు వేస్తున్నారని పేర్కొంది. ఈమేరకు అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేస్తూ.. పశ్చిమాసియా సంక్షోభంలో పాల్గొన్న ఏ దేశానికీ తాము ఎలాంటి ఆయుధాలు సరఫరా చేయలేదని వివరించింది. సెన్సేషనలిజం కోసమే కొన్ని మీడియా సంస్థలు తమపై నిరాధార ఆరోపణలతో కథనాలు ప్రసారం చేస్తున్నాయని విమర్శించింది.

## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనుల పై ప్రభుత్వం శరవేగంగా చర్యలు

-మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులపై తమ ప్రభుత్వం శరవేగంగా చర్యలు చేపట్టిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ సచివాలయంలో కాళేశ్వరం బ్యారేజీలపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. బ్యారేజీల్లో తీవ్రమైన లోపాలని ఎన్డీఎస్ఏ అధికారులు గుర్తించారని తెలిపారు. 2027 నుంచి 2028 వరకు బ్యారేజీల పునరుద్ధరణ పనులు పూర్తి చేస్తామని అన్నారు. AFRY ఇండియా IIT ముంబైకి డిజైన్ బాధ్యతలు అప్పగిస్తామని స్పష్టం చేశారు. CWPRSకు అత్యున్నత ప్రాధాన్యమని.. 45 రోజుల పరీక్షలు ఉంటాయని తెలిపారు. స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేస్తామని.. వారానికి రెండుసార్లు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఎల్ అండ్ టీ సహా సంస్థలకు క్యాంపులు రీ-ఆక్టివేట్ చేయాలని ఆదేశించారు. అన్ని పరీక్షలు సంయుక్తంగా నిర్వహించాలని అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనలు చేశారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ 'దోచుకో-దాచుకో' పథకం నడిపిస్తోంది

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 'దోచుకో-దాచుకో' అనే కొత్త పథకాన్ని ప్రారంభించిందని, ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల వరకు అందరూ అవినీతి, దోపిడీకి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో క్యాతనపల్లి మున్సిపాలిటీకి ఎన్నికైన బీఆర్ఎస్ కౌన్సిలర్ల అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి అంతటి భారీ అవినీతిపరుడైన ముఖ్యమంత్రి దేశంలోనే మరొకరు లేరని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు తోడుదొంగల్లా మారి ఒకరినొకరు కాపాడుకుంటున్నాయని కేటీఆర్ ఆరోపించారు. "సింగరేణిలో వేల కోట్ల రూపాయల దోపిడీ జరుగుతున్నా, 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఉలుకూపలుకూ లేకుండా మౌనంగా ఉంది. దీనిపై సీబీఐ విచారణ జరపాలని కోరినా పట్టించుకోవడం లేదు. ప్రధాని మోదీ తెలంగాణకు వచ్చి 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని విమర్శించారు. హోంమంత్రి అమిత్ షా తెలంగాణ కాంగ్రెస్ ఏటీఎంగా మారిందని ఆరోపించారు. కానీ, ఇప్పటివరకు ఆ ఆరోపణలపై ఎందుకు విచారణకు ఆదేశించలేదు? దీన్నిబట్టి కాంగ్రెస్, బీజేపీలు చీకటి దోస్తులని, ఒకరి అవినీతిని మరొకరు కాపాడుకుంటున్నారని స్పష్టమవుతోంది," అని కేటీఆర్ విమర్శించారు.

## 2029లోపే మహిళా రిజర్వేషన్లు.. మద్దతు కోరుతూ పార్టీలకు ప్రధాని మోదీ లేఖ

-మొదటిపేజీ తరువాయిద

ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లుపై చారిత్రక చర్చ జరగనుందని, దీని ఆమోదానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తుందని ప్రధాని తన లేఖలో పేర్కొన్నారు. "ఏప్రిల్ 16 నుంచి నారీశక్తి వందన్ అధినియంపై పార్లమెంట్‌లో చారిత్రక చర్చ జరగనుంది. ఇది మన ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఒక గొప్ప అవకాశం. అందరినీ కలుపుకొని ముందుకు సాగాలన్న మన సమష్టి నిబద్ధతను చాటుకోవాల్సిన సమయం ఇది" అని మోదీ పేర్కొన్నారు. జాతి నిర్మాణంలో మహిళల పాత్రను ప్రశంసిస్తూ, వారు నిర్ణయాధికారంలో చురుకైన పాత్ర పోషించినప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు. 2023లో పార్టీలకు అతీతంగా ఎంపీలందరూ ఈ బిల్లుకు మద్దతు పలికిన క్షణాలను ప్రధాని గుర్తుచేశారు. దేశ మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి అందరూ ఏకతాటిపై నిలిచిన ఆ సందర్భం చిరస్మరణీయమని అన్నారు. అయితే, రిజర్వేషన్ల అమలు సమయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో, నిపుణులు, రాజకీయ పార్టీలతో విస్తృత చర్చల అనంతరం ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందని తెలిపారు.

# ప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే కన్నుమూత

-మొదటిపేజీ తరువాయి

ప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే (92) తుది శ్వాస విడిచారు. శనివారం సాయంత్రం ఆమె అస్వస్థతకు లోనయ్యారు. ఛాతిలో ఇన్ఫెక్షన్ సోకడంతో ఆమెను ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చేర్పించగా ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆమె కుమారుడు ఆనంద్ భోంస్లే ధ్రువీకరించారు. తన తల్లి అంత్యక్రియలను సోమవారం సాయంత్రం ముంబైలోని శివాజీ పార్క్‌లో నిర్వహిస్తామని చెప్పారు. 1933 లో జన్మించిన ఆశా భోంస్లే పదేళ్ల వయసులో ఒక మరాఠీ సినిమాలో తొలి పాటను పాడారు. ఆ తరువాత దాదాపు ఎనిమిది దశాబ్దాల పాటు తన అద్భుత గాత్రంతో సంగీత ప్రియులను అలరించారు. 2023 లో తన 90వ పుట్టిన రోజు సందర్భంగా దుబాయ్‌లో లైవ్ కార్యక్రమంలో ఏకంగా మూడు గంటల పాటు పాడి అభిమానులను ఆశ్చర్యంలో ముంచెత్తారు. సంగీత ప్రపంచంలో ఎనలేని ప్రతిభ కనబరిచిన ఆమె పద్మ విభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డులతో పాటు అనేక ఇతర సత్కారాలను అందుకున్నారు. ఆశా భోంస్లే మృతిపై వివిధ రంగాల ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖ గాయని ఆశా భోంస్లే మరణంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆదివారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో 'ఆశా భోంస్లే మరణం దేశంలోని సాంస్కృతిక, కళారంగాలకు తీరని లోటు. భారతీయ సంగీత రంగానికి ఆమె అందించిన సేవలు చిరస్మరణీయం. ఆశా కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రపంచానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఆశా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా' అని అన్నారు.

**ఆశా భోంస్లే గొంతు అమరం:మంత్రి కోమటిరెడ్డి**

లెజెండరీ గాయని ఆశా భోంస్లే మరణంపై రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆశా భోంస్లే మరణం కేవలం సినీ రంగానికే కాకుండా, యావత్ సంగీత ప్రపంచానికి తీరని లోటన్నారు. ఏడు దశాబ్దాలకు పైగా వేల సంఖ్యలో పాటలు పాడి..సంగీత ప్రియులను అలరించిన ఆమె గొంతు అమరం అంటూ కీర్తించారు. ఆశా భోంస్లే శాస్త్రీయ సంగీతం నుంచి పాప్ సాంగ్స్ వరకు, అన్ని భాషల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప గాయని అన్నారు. సంగీత రంగంలో ఆమె సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఆమెను 'దాదాసాహెబ్ ఫాల్కే', 'పద్మ విభూషణ్' వంటి అత్యున్నత పురస్కారాలతో గౌరవించిందని గుర్తు చేశారు.

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల.. అమ్మాయిలదే హవా

-మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 1,495 పరీక్షా కేంద్రాల్లో సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. అనంతరం మార్చి 15 నుంచి ఏప్రిల్ 1వ తేదీ మధ్య 20 కేంద్రాల్లో సమాధాన పత్రాల మూల్యాంకన ప్రక్రియను రికార్డు సమయంలో పూర్తి చేసి, వేగంగా ఫలితాలను సిద్ధం చేశారు.

**వెబ్‌సైట్లు, వాట్సాప్‌లోనూ ఫలితాలు**

విద్యార్థులు తమ ఫలితాలను సులభంగా తెలుసుకునేందుకు ఇంటర్ బోర్డు పలు మార్గాలను అందుబాటులోకి తెచ్చింది. అధికారిక వెబ్ సైట్లయిన tgbie.cgg.gov.in, results.cgg.gov.inలను సందర్శించి, తమ హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయడం ద్వారా మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది ప్రత్యేకంగా వాట్సాప్ ద్వారా కూడా ఫలితాలు తెలుసుకునే సౌకర్యాన్ని కల్పించారు. -8096958096- నంబర్‌కు వాట్సాప్‌లో 'ఎఱ' అని మెసేజ్ పంపి, సూచనలను అనుసరించి హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేస్తే వెంటనే ఫలితాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. అక్కడే మార్కుల షీట్‌ను డౌన్‌లోడ్ చేసుకునే వీలుంది.

**మే నెలలో సప్లిమెంటరీ పరీక్షలు**

వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయిన విద్యార్థుల కోసం మే నెలలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటించనున్నారు. వీటి ఫలితాలను కూడా అదే నెల చివరికల్లా ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.

# చర్చలు విఫలం.. ఏం జరగబోతోందనే టెన్షన్‌లో పశ్చిమాసియా

-మొదటిపేజీ తరువాయి

పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా, ఇరాన్ మధ్య జరిగిన సుదీర్ఘ శాంతి చర్చలు విఫలమయ్యాయి. పాకిస్థాన్ లోని ఇస్లామాబాద్ వేదికగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ స్పీకర్ ఘాలిబాఫ్ బృందాల మధ్య 21 గంటల పాటు చర్చలు జరిగాయి. అయితే, ఎలాంటి ఒప్పందం కుదరకుండానే అర్ధాంతరంగా ముగిశాయి. పశ్చిమాసియాలో అమలవుతున్న రెండు వారాల కాల్పుల విరమణ గడువు ముగియడానికి ముందు చోటుచేసుకున్న ఈ పరిణామంతో ఇకముందు ఏం జరగనుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**మూడు ఆప్షన్ లు..**

చర్చలు విఫలమవడంతో మూడు ప్రధాన పరిణామాలు చోటుచేసుకోవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

మొదటిది.. కాల్పుల విరమణ ముగిసిన వెంటనే మళ్లీ యుద్ధం ప్రారంభం కావడం. ఇప్పటికే ఇరాన్ తన క్షిపణులను సిద్ధం చేసుకుందన్న సమాచారంతో అమెరికా, ఇజ్రాయెల్ బలగాలు అప్రమత్తమయ్యాయి. ఇది ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసే ప్రమాదం ఉంది.

రెండోది.. ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధిని దిగ్బంధించడం. ఇది ఇరాన్ చేతిలో ఉన్న శక్తిమంతమైన అస్త్రం. దీనిని ప్రయోగిస్తే అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగిపోతాయి.

మూడోది.. చైనా వంటి దేశాలు ఇరాన్‌కు బహిరంగంగా సైనిక మద్దతు పలకడం. ఈ పరిణామాలు అంతర్జాతీయంగా ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉంది.

**పట్టువీడని ఇరు దేశాలు..**

చర్చల సందర్భంగా తమపై విధించిన ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయాలని ఇరాన్ పట్టుబట్టగా, హార్మూజ్ జలసంధిలో స్వేచ్ఛాయుత రవాణాకు హామీ ఇవ్వడంతో పాటు చైనా నుంచి ఆయుధాలు తీసుకోవడం ఆపాలని అమెరికా షరతు విధించింది. తమ తమ డిమాండ్ల విషయంలో రెండు దేశాలు వెనక్కి తగ్గకపోవడంతో చర్చలు విఫలమయ్యాయి. శాంతి ప్రయత్నాలు బెడిసికొట్టడంతో ఇప్పుడు అందరి దృష్టి కాల్పుల విరమణ తర్వాత పశ్చిమాసియాలో జరగబోయే పరిణామాలపైనే కేంద్రీకృతమై ఉంది.

# అమీన్‌పూర్ తండాలో కూల్చివేతల పై స్టేటస్ కో

-మొదటిపేజీ తరువాయి

కాగా, ఎలాంటి నోటీసులివ్వకుండా వారాంతమైన శనివారం రోజున అక్రమంగా అమీన్‌పూర్‌లో కూల్చివేతలు చేపడుతున్నారంటూ గజ్జ రంగారావు మరో 11మంది హైకోర్టులో హౌజ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ బీ విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి వాదనలు వినిపించారు. దాదాపు 2వేల మంది సిబ్బంది, జేసీబీలు, బుల్డోజర్లు, భారీ యంత్రాలతో హైడ్రా కూల్చివేతలు చేపడుతోందని తెలిపారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పిటిషనర్లను వారి ఇళ్లనుంచి బయటకు గెంటేశారని చెప్పారు. హైడ్రా తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. సర్వేనెంబర్ 119లో ఎక్కువ భాగం ఖాళీస్థలం మాత్రమే ఉందని.. చట్టవిరుద్ధంగా ఎలాంటి నిర్మాణాలను కూల్చడంలేదని పేర్కొన్నారు. ఓ కేసులో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయడానికి రెవెన్యూశాఖ సూచనల మేరకు సదరు స్థలం రక్షణ చర్యలు చేపట్టినట్టు తెలిపారు. సర్వే నెంబర్ 119, 121లో విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని దాఖలైన పిటిషన్లను, వాటిపై దాఖలైన అప్పీళ్లను ఇదే హైకోర్టు కొట్టేసిన విషయాన్ని గమనించాలని కోరారు. పిటిషనర్లకు ఎలాంటి టైటిల్ లేదనే విష యం దానిద్వారా స్పష్టమవుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సదరు భూమిని రెవెన్యూ శాఖ సూచనల ప్రకారం రక్షించి, కంచె వేయడంవరకే తమ బాధ్యత అని పేర్కొన్నారు. హోంశాఖ తరఫున న్యాయవాది వాదిస్తూ.. హైడ్రా విజ్ఞప్తి మేరకే పోలీసు రక్షణ అందిస్తున్నామని, ఇందులో తమపాత్ర ఏమీ లేదన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. వచ్చే విచారణవరకు సర్వే నెంబ ర్ 119లో నిర్మాణాల విషయంలో యథాతథ స్థితి కొనసాగించాలని హైడ్రాకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ 27కు వాయిదా పడింది. మీన్‌పూర్ మండలంలో శనివారం హైడ్రా చేపట్టిన చర్యలకు హైకోర్టు మద్దతు తెలిపిందని హైడ్రా అధికారులు వెల్లడించారు. ఐలాపూర్ తండాలోని సర్వే నంబరు 119లో ఇప్పటికే ఉన్న నిర్మాణాల విషయంలో మాత్రమే కోర్టు యథాతథ స్థితిని కొనసాగించిందని స్పష్టం చేశారు. అయినా.. తండాలోని ఏ నిర్మాణాలనూ తాము కూల్చివేయడం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ/ వివాదాస్పద భూమికి కంచె వేసి భద్రపరచుకోవడానికి కోర్టు తమకు అనుమతి ఇచ్చిందని, కంచె వేసే పనిని ఇకపైనా కొనసాగిస్తామని ప్రకటించారు. సిబ్బంది అలిసిపోయినందున శనివారం రాత్రికి విరామం ఇచ్చి, ఆదివారం ఉదయం 6 గంటల నుంచి పనిని తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పరిశ్రమలు వస్తున్నాయి

-మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టు రావడం వల్లే సిద్దిపేట జిల్లాకు పరిశ్రమలు వస్తున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ఈ ప్రాంతానికి ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ వచ్చినా, బయోగ్యాస్ ప్లాంట్ వచ్చినా రెండింటికీ కాళేశ్వరం ప్రాజెక్టే కారణమని చెప్పారు. నంగునూరు మండలం నర్మెట్టలో రూ.700 కోట్లతో చేపట్టిన జూనో జుల్ ప్రైవేట్ కంపెనీ సీపీజీ ప్రాజెక్టు పనులకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యకమంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ ఎంపీ రాయపాటి సాంబశివరావు, ఎంపీ భువనేశ్వర్ కలిత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, జూనో జుల్ సీఈవో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఈ ప్రాంతంలో పరిశ్రమలు రావాలని భూములు సేకరించాం. పరిశ్రమలు రావడం మన ప్రాంతం అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతుంది. ఈ ప్రాజెక్ట్ ఇక్కడికి రావడం వల్ల రైతులకు వరితోపాటు గడ్డికీ డబ్బులు వస్తాయి. రాజకీయాలకు అతీతంగా సంస్థల స్థాపనకు సహకరించాలి. పశ్చిమాసియా యుద్ధం వల్ల భయం నెలకొంది. మన దేశానికి అవసరమైన గ్యాస్ 50 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ఇలాంటి ప్రాజెక్టులు వస్తే గ్యాస్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధిస్తాం. ఇతర దేశాలపై ఆధారపడటం మానేస్తాం' అని చెప్పారు.

# ప్రకృతి ఆశ్రమంలో మాడిశెట్టి శ్రీనివాస్‌కు ఘన సన్మానం

కొత్తగూడెం: ఆర్ సి ఏప్రిల్ 12(తెలంగాణ పత్రిక)

పట్టణానికి సేవలతో ప్రత్యేక గుర్తింపు పొందిన సామాజిక సేవకుడు మాడిశెట్టి శ్రీనివాస్‌ను ప్రకృతి ఆశ్రమంలో ఘనంగా సన్మానించారు. ప్రజా సంఘాలు, తెలంగాణ ఉద్యమకారులు, సామాజికవాదులు, బీసీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఎంజీ రోడ్‌లో వస్త్ర వ్యాపారం ప్రారంభించి ఆర్థికంగా స్థిరపడిన శ్రీనివాస్, తన వ్యక్తిగత అభివృద్ధిని సమాజ సేవతో మేళవించుకున్నారు. పట్టణంలో ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు ముందుండి సహాయం చేస్తూ అనేక కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచారు. విద్యార్థులకు విద్యాసహాయం, పేదలకు ఆర్థిక సహకారం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం అందించడం వంటి సేవలు ఆయన ప్రత్యేకతగా నిలిచాయి. అనాథలు, వృద్ధుల కోసం "స్నేహలత సంధ్యా ఆశ్రమం"ను స్థాపించి, ఎంతోమందికి ఆశ్రయం కల్పించి పునరావాసం అందించడం ద్వారా ఆయన సేవలు మరింత విశిష్టంగా నిలిచాయి. సమాజంలో వెనుకబడిన వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తూ మానవతా విలువలను నిలబెట్టారు. 1969 తెలంగాణ ఉద్యమం నుంచి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు చురుకుగా పాల్గొని తన ఉద్యమ స్ఫూర్తిని చాటుకున్నారు. బీసీ వర్గాల హక్కుల కోసం పోరాడుతూ ఆర్. కృష్ణయ్య నాయకత్వాన్ని బలపరిచారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీసీ ఉద్యమాన్ని బలపరిచిన కీలక వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుతం 80 సంవత్సరాల పైబడిన వయస్సులో కూడా ఆయన సేవా తపన ఏమాత్రం తగ్గలేదు. సామాజిక కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికీ చురుకుగా పాల్గొంటూ యువతకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నారు. స్నేహశీలి, మృదుస్వభావిగా పేరుగాంచిన శ్రీనివాస్ సేవలను సభలో పలువురు ప్రసంగకర్తలు ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రకృతి ఆశ్రమంలో ఆయనకు శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలు సమాజానికి ఆదర్శమని, ఇలాంటి



వ్యక్తులను గౌరవించడం ద్వారా మంచి విలువలు కొనసాగుతాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు. ఈ సన్మానం ఆయన జీవితాంత సేవలకు లభించిన అరుదైన గౌరవంగా నిలిచింది.

# మనువాదుల నుండి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం







-సనాతన ధర్మాన్ని వ్యతిరేకించిన అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలి.
-కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ వెంకటేశ్వరరావు
-సిఐటియు - కేవీపీఎస్ ఆధ్వర్యంలో సెమినార్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12

మనువాదుల నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సనాతన ధర్మం పేరుతో అణగారిన వర్గాల పట్ల వివక్షత చూపెడుతున్న బిజెపి మతోన్మాద విధానాల వ్యతిరేకంగా నేటి యువత ఉద్యమించాలన్నారు. , కార్మికులు, కర్షకులు కుల నిర్మూలన కోసం పోరాటం చేస్తున్న సామాజిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని కుల వ్యవక్షత వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక టీచర్స్ భవన్లో జరిగిన " భారత రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు" అనే అంశంపై సెమినార్ సీఐటీయూ పట్టణ కన్వీనర్ భూక్య రమేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్లో ముఖ్యఅతిథిగా మచ్చా వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఏర్పాటు కోసం అన్ని వర్గాల ప్రజలు సమాన హక్కుల కల్పించడానికి కోసం సమ సమాజ స్థాపనకై రాజ్యాంగ హక్కులు కల్పించబడే విధంగా కృషి చేసిన బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై నేటి యువత నడుం బిగించాలని అన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో అనేక అంశాలు ఉన్నప్పటికీ వాటి ఆచరణలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ విలువలకు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు . అదే స్థానంలో మనువాద సిద్ధాంతాన్ని తీసుకు వస్తున్నారని తెలిపారు .సనాతన ధర్మం పేరుతో గత ఆచార, మత సాంప్రదాయాల వలనే ఉండాలని ప్రచారం చేస్తున్నారన్నారు. నూతన సాంస్కృతిక విప్లవంలో సామాజిక న్యాయం , ఆర్థిక స్వావలంబన, విద్యా ఉపాధి కల్పనలో వెనుకబడిన తరగతులన్నీ రోజు రోజుకు వెనకబాటు అవుతున్నాయి తప్ప మార్పు కల్పించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సనాతన ధర్మం పేరుతో హిందూ ధర్మ శాస్త్రం ప్రకారం హిందువులందరూ ఒక్కటేన ముస్లింలు క్రిస్టియన్లు ఇతర సామాజిక వెనుకబడిన తరగతులన్నీ వేరు అంటూ విభజిస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ మత చాందసవాదానికి వ్యతిరేకంగా నేటి యువత భౌతిక పరిస్థితులను అధ్యయనం చేసి అందరూ సమానంగా ఉండే సోషలిజం కోసం అంబేద్కర్ కలలుగన్న రాజ్యాంగం అమలు కోసం అసలైన కులం నిర్మూలన జరిగే విధంగా ప్రతి ఒక్కరు పోరాటాలు చేయాలని ఆయన అన్నారు . అన్ని రంగాల కార్మికులు సంఘటిత అసంఘటిత కార్మికుల సామాజికంగా వెనుకబడిపోతున్నారని వారి వేతనాల్లో కూడా వివక్షత కొనసాగుతున్నదని, పని ఒక్కటే ఐనప్పటికీ వేతనాల అమలులో ద్వంద వైఖరి వహిస్తున్న పాలకవర్గ విధానాలపై పోరాటం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు . రాజ్యాంగ రక్షణ కోసం సనాతన ధర్మాన్ని పాటించాలని మనువాదులు చేస్తున్న కుట్రని తీపి కొట్టాలని నేటి ప్రజానీకానికి పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న కుల నిర్మూలన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు . వెనుకబడిన తరగతుల ప్రజలు విద్యను అభ్యసించకూడదని, పండితులు పఠించే, పాఠాలను చదివినా, చెవితోటి విన్న కళ్ళతోటి చూసిన కళ్లలో సూదులు పొడిచారని, చెవిలో సీసం పోసి, చదువులకు దూరం చేసిన ఒకనాటి సనాతన ధర్మాన్ని బూచిగా చూపెట్టి అదే సనాతన ధర్మం నేడు అందరూ పాటించాలని రాజ్యాంగాన్ని స్థానంలో మనువాద రాజ్యాన్ని తీసుకురావాలని ఉవ్విళ్లూరుతున్న ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాద విధానాలపై అందరం సంఘటితం కావాలని ఆయన పిలుపునిచ్చారు .అంబేద్కర్ రచనలు ప్రసంగాలు ప్రతి పౌరుడు అధ్యయనం చేయాలని భౌతిక పరిస్థితులను బట్టి ప్రచారాన్ని చేసి , ప్రజా పోరాటాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా రమేష్, కెవిపిఎస్ జిల్లా నాయకులు నందిపాటి రమేష్, రిటైర్డ్ సింగరేణి జనరల్ మేనేజర్ మేకల కనకయ్య, రిటైర్డ్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కె వీరభద్రం, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు , కూరపాటి శైలజ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగకృష్ణ సిఐటి నాయకులు నిహారిక, ఐద్వా, సీఐటీయూ నాయకులు రజిత, వై వెంకటేశ్వరరావు , సురం ఐలయ్య, బాలకృష్ణ, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నీ మైదానం పరిశీలన

-గ్రామీణ యువత పాల్గొని టోర్నీని విజయవంతం చేయాలని సిద్ధం వేణు పిలుపు

ఇల్లంతకుంట ఏప్రిల్ 12 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం ముస్కాన్‌పేట శివారులోని సింగిరెడ్డి వీరారెడ్డి వ్యవసాయ భూమిలో నిర్వహించబోయే కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నీ క్రీడామైదానాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సారథ్యంలో బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా ఈ టోర్నీ నిర్వహించబడుతోందని తెలిపారు. టోర్నీని సోమవారం ఉదయం 9 గంటలకు రసమయి బాలకిషన్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగన్న ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.మండలంలోని 14 ఎంపీటీసీ స్థానాల పరిధి నుంచి 14 జట్లు పాల్గొననున్నాయని, విజేతలకు ప్రథమ బహుమతి. 50, వేల రూపాయలు ద్వితీయ బహుమతి .25, రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో విజేత జట్టును జిల్లా స్థాయి టోర్నీకి పంపనున్నట్లు చెప్పారు. క్రీడాకారులు



గెలుపు--ఓటములను సమానంగా స్వీకరించి టోర్నీని విజయవంతం చేయాలని సిద్ధం వేణు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఉడుతల వెంకన్న, గొడిసెల జితేందర్, గొల్లపల్లి సర్పంచ్ రడం లక్ష్మీ ప్రవీణ్, ఉపసర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎండీ సాదుల్, సావనపెల్లి అనీల్, పెద్దలింగాపూర్ ఉపసర్పంచ్ ఎలవేని రమేష్, ర్యాగటి రమేష్, దయ్యాల మహేష్, సదువాల పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

## సొంతఇంటి కల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు



భిక్కనూరు ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చిరకాల స్వప్నం సొంతింటికల గృహ నిర్మాణంకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహనిర్మాణం పథకంలో లబ్ధిదారులు కొండోజి నాగరాజు-లత,సింగిలి ప్రభాకర్ నూతన గృహప్రవేశంకు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, సర్పంచ్ కోడూరి సాయగౌడ్,ఉపసర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి,పాల్గొని రిబ్బన్ కట్ చేసి నూతన గృహప్రవేశం చేశారు,అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు, లబ్ధిదారులు మాట్లాడుతు పేదప్రజల సొంతఇంటి గృహనిర్మాణం చిరకాలస్వప్నం నెరవేరుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ ఆలీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తపరిచారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇటిక్యాల బాగారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్ చారి,నట్ట లింగం,పుట్ట బాలు,ఏల్లం రెడ్డి, కంటి నర్సింలు మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్, బొంది గణేష్,వడ్ల దేవరాజ్, చల్మెడ బాబు, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా

-జోంద్లే సునీల్

ముధోల్:12 ఏప్రిల్ (తెలంగా ణ పత్రిక)



ముధోల్ మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుని గా జోంద్లే సునీల్ ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. మండల కేంద్రంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా (ప్రెస్ క్లబ్) ఆధ్వర్యంలో మండల విలేకరు లు సమావేశమై కమిటీని ఎన్నుకు న్నారు. ఉపాధ్యక్షులుగా సొన్కాంబ్లే రాహుల్, మల్లేష్ , ప్రధాన కార్యదర్శి గా ముఫ్తీ రాయిస్ ఖాస్ మి , కోశా ధికారిగా దొంతుల్వార్ రమేష్, సం యుక్త కార్యదర్శి శరత్ గైక్వాడ్ గా ఎన్నుకున్నారు, సభ్యులు దుర్గా ప్రసాద్, మురళిగౌడ్, తిరుపతి గౌ డ్,విజయ్, పి.నాగేష్,నాగేష్, పవ న్, బషీర్, అజీమ్,సుభాష్, ఎన్నుకు న్నారు.దీంతో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ .. ప్రజల సమస్యలను వెలికి తీసి నిజాయతీగా పని చేసేలా కృషి చేస్తామని అన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12



సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన వీణవంక జిజేసి విద్యార్థులు

-విద్యార్థులను అభినందించిన కళాశాల అధ్యాపక బృందం

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 12 ( తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కార్పొరేట్ స్థాయి ఫలితాలతో విజయకేతనం ఎగరవేశారు. కార్పొరేట్ స్థాయి ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించారు. విద్యార్థుల విజయానికి సహకరించిన అధ్యాపక బృందానికి విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రథమ సంవత్సరములో 47 మంది గాను ఐదుగురు ఉత్తీర్ణత సాధించగా,ద్వితీయ సంవత్సరములో 68 మంది గాను 17 మంది ఉత్తీర్ణత సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలు దాసారపు రజని బైపిసి సెకండ్ ఇయర్ 913/1000,పస్తం వెంకటేష్ ఎంపీసీ సెకండ్ ఇయర్ 833 /1000,పి.సాయి తేజ సీఈ సి సెకండియర్ 505/1000,దసారపు వైశాలి బైపిసి ఫస్టియర్ 347/440 సాధించి వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అద్భుత విజయాలను నమోదు చేశారు.

# నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

**-నూతన వస్త్రాలు అందజేసిన దోమకొండ మాజీ జడ్పీటీసీ**



కామారెడ్డి , ఏప్రిల్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇల్లు లేని నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది దాంట్లో భాగంగానే ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామ సర్పంచ్ ఐరేణి నర్సయ్య,మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారులైన. 4 గురు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని నాలుగు కుటుంబాలకు నూతన వస్త్రాలను తీగల తిరుమల్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలను అందిస్తున్నారని వివరించారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు పేదవారికి ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సీతారం మధు, గోపాల్ రెడ్డి, శమ్మి, నయీమ్, నరేష్, నర్సింలు, బాలాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం వజ్రాయుధం లాంటిది

**-బండారు శంకర్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి**

కామారెడ్డి , ఏప్రిల్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కేంద్ర ప్రభుత్వం 2005లో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు యువకులు వజ్రాయుధంగా మలుచుకొని మానవ హక్కులను పరిరక్షించు కోవాలని అఖిలభారత సమాచార హక్కు చట్ట రక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ పథకాలు వాటి ఖర్చుల వివరాలు బహిర్గతం చేయడంలో ప్రతి అంశం ప్రజలకు తెలిసే విధంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రవేశపెట్టింది అని వివరించారు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రవేశద్వారం వద్ద సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలి అందులో సంబంధిత అధికారి హోదా ఫోన్ నెంబర్లు స్పష్టంగా పేర్కొనాలి సమాచారం కోసం కార్యాలయ సమాచార అధికారికి 6(1) ప్రకారము దరఖాస్తు పెట్టుకోవాలి 30 రోజులలో సమాచారం అందించని పక్షంలో ఆపిలేట్ అధికారికి ఆపిల్ చేసుకోవాలి అప్పటికి సమాచారం ఇవ్వకపోతే సమాచార హక్కు రాష్ట్ర కమిషనర్ కు అప్పిలు చేసుకోవచ్చును ఈ చట్టం గురించి తెలియక విద్యార్థులు యువకులు, కార్యాలయాలు చెట్టు తిరుగుతూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఈ ఈ చట్టం అందరికీ తెలిపేందుకు దోమకొండ మండల కేంద్రంలో కార్యాలయం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు చట్టం కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే 9397312396 నంబర్ను సంప్రదించవచ్చునని ఆయన వివరించారు.

# ఇంటర్ ఫలితాల్లో మెరిసిన అల్ఫోర్స్ ఆణిముత్యం

జగిత్యాల, ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక )



తెలంగాణ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో జగిత్యాల పట్టణానికి చెందిన అల్ఫోర్స్ విద్యార్థిని సాందరికారి లహరి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో లహరి 1000 మార్కులకు గాను 995 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో టాప్ ర్యాంకర్గా నిలిచింది. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి, అల్ఫోర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీ జగిత్యాల ప్రిన్సిపాల్ రజిని, లెక్చరర్లు ఆమెను అభినందించారు.అలాగే లహరి తల్లిదండ్రులు సాందరికారి ఉమ, సురేష్ సంతోషం వ్యక్తం చేస్తూ, ఆమె భవిష్యత్తులో కూడా ఉన్నత చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన రాజన్న సిరిసిల్ల కేజీబీవీ విద్యార్థులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల (కేజీబీవీ) విద్యార్థులు ఈ రోజు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరం ఫలితాలు కేజీబీవీ సిరిసిల్ల -- బైపీసీ లో కీర్తన 440లో 436 మార్కులు సాధించింది. కేజీబీవీ మద్రిపల్లి -- ఎంపీసీ లో బి. మమత 470లో 466 మార్కులు సాధించింది. కేజీబీవీ రుద్రంగి -- ఎంపీసీ లో జి. మమత 470లో 466 మార్కులు సాధించింది. కేజీబీవీ తంగళ్లపల్లి -- ఎంఫీహెచ్డబ్ల్యూ లో ఎల్. శృతి 500లో 490 మార్కులు సాధించింది. కేజీబీవీ తంగళ్లపల్లి -- సీఈసీ లో సి.హెచ్. దివ్య చైత్ర, ఇందు శ్రీ 500లో 488 మార్కులు సాధించారు. కేజీబీవీ బోయినపల్లి -- ఎంఎల్టీ లో జి. గాయత్రి 500లో 482 మార్కులు సాధించింది. కేజీబీవీ వేములవాడ -- ఏఐఎంఎల్ లో అక్షిత 500లో 486 మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరం ఫలితాలు: వీర్నపల్లి ఎంపీసీ -- 95% ఉత్తీర్ణత కేజీబీవీ సిరిసిల్ల బైపీసీ -- 96% ఉత్తీర్ణత కేజీబీవీ తంగళ్లపల్లి ఎంఫీహెచ్డబ్ల్యూ -- 97% ఉత్తీర్ణత అదేవిధంగా, కేజీబీవీ తంగళ్లపల్లి సీఈసీ, ఎంఫీహెచ్డబ్ల్యూ మరియు కేజీబీవీ వేములవాడ ఏఐఎంఎల్ ప్రథమ సంవత్సరంలో 100% ఉత్తీర్ణత సాధించాయి.ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు మొత్తం 328 మంది విద్యార్థులు హాజరుకాగా, అందులో 278 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 478 మంది హాజరై, 400 మంది ఉత్తీర్ణత సాధించారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 85గా నమోదైంది.ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి డా. జగన్ మోహన్ రెడ్డి అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డా. జగన్ మోహన్ రెడ్డి అభినందించారు.

# విలేకరి ముసుగులో వసూళ్లు

**-కత్తితో బెదిరించి ఫోన్ పే ద్వారా వసూలు**
**-వేములవాడలో నకిలీ జర్నలిస్టు అరెస్ట్, రిమాండ్**
**-బాధితులను బెదిరిస్తే కఠిన చర్యలు తప్పవు**
**-వేములవాడ టౌన్ సీఐ వీర ప్రసాద్ హెచ్చరిక**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12, తెలంగాణ పత్రిక

విలేకరుల ముసుగు లో కొంత మంది నకిలీ జర్నలిస్టులు వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నారు.తాజా గా వేములవాడ పట్టణం లోని ఓ సూపర్ మార్కెట్ యజమానిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన నిందితుడిని వేములవాడ టౌన్ పోలీసులు ఆది వారం అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. ఈ మేరకు వేములవాడ టౌన్ సీఐ బి. వీర ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేటకు చెందిన గోడిశేల మహేష్ అనే వ్యక్తి జర్నలిస్టుగా పరిచయం చేసుకుని, సూపర్ మార్కెట్ యజమానిని భయభ్రాంతులకు గురిచేశాడు. అధికారులతో తనిఖీలు చేయిస్తానని, పత్రికల్లో వ్యతిరేక వార్తలు రాస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. కత్తితో ప్రాణహాని తలపెడతానని హెచ్చరించి బాధితుడి నుండి ఫోన్ పే ద్వారా రూ. 42,000 వసూలు చేశాడు. నిందితుడు మళ్లీ డబ్బుల కోసం వేధిస్తుండటంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించారు.ఎస్ఐ రామ్మోహన్, కానిస్టేబుల్ గోపాల్ దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసి సాక్ష్యాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా మీడియా ముసుగు , అధికారుల పేరుతో బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలను



కోరారు.చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిందితుడు మహేష్ చేతిలో మరెవరైనా మోసపోయి ఉంటే స్టేషన్లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# జీవితం పరీక్షల ఫలితం కంటే గొప్పది. నేటి ఓటమే?రేపటి విజయానికి సంకేతం

**-పరీక్షా ఫలితం ఒక మలుపు మాత్రమే.. గమ్యం కాదు!**
**-ఫెయిల్ అయితే మరో అవకాశం ఉంటుంది**
**-గూడూరు పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ వస్రా వినయ్ కుమార్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్ 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, ఇంటర్మీడియట్ ఫలితాల విడుదల నేపథ్యంలో, గూడూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వస్రా వినయ్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల విద్యార్థిని, విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఫలితాలు ఆశించిన స్థాయిలో రానంత మాత్రాన జీవితం ముగిసిపోదని, అపజయాలను విజయానికి సోపానాలుగా మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. ధైర్యం కోల్పోవద్దు పరీక్షలో తప్పడం అనేది కేవలం ఒక చిన్న ఆటంకం మాత్రమే. ఒకసారి ఫెయిల్ అయితే పట్టు వదలని విక్రమార్కుడిలా? మరోసారి ప్రయత్నించి విజయం సాధించాలని సూచించారు.? తొందరపాటు నిర్ణయాలు వద్దని, క్షణికావేశంలో తీసుకునే తప్పుడు నిర్ణయాల వల్ల కన్నవారికి, కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగల్చవద్దని అన్నారు. ఏ సమస్యకైనా చావు పరిష్కారం కాదని, పట్టుదలే విజయ రహస్యంమని, ఓటమిని సవాల్గా స్వీకరించి, కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, ఎందరో గొప్ప వ్యక్తులు జీవితంలో ఎన్నోసార్లు విఫలమై, ఆ తర్వాతే చరిత్ర సృష్టించారని ఆయన గుర్తు చేశారు. జీవితం పరీక్షల కంటే చాలా గొప్పదని నేటి ఓటమి రేపటి విజయానికి తొలి అడుగు కావాలని అన్నారు. అదేవిధంగా పిల్లలపై




తల్లిదండ్రులు మితిమీరిన ఒత్తిడి పెంచకుండా, ఫలితాలు ఎలా ఉన్నా? వారికి అండగా నిలబడాలని, గూడూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వస్రా వినయ్ కుమార్ కోరారు. ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేసేలా వారిని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆన్ లైన్ పెట్టుబడులతో జాగ్రత్త: అడిషనల్ ఎస్పి

చండూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12

నల్గొండలో భారీ ఇన్వెస్ట్మెంట్ మోసం వెలుగులోకి . వి.ఐ.పి.ఎస్ గ్రూప్ పేరిట కోట్ల రూపాయల మోసం అధిక లాభాలు - క్యాష్బ్యాక్ అంటూ ప్రజలను మోసం చేస్తున్న వి.ఐ.పి.ఎస్ కంపెనీ ఏజెంట్లు 10 మంది అరెస్ట్ ... పరారీలో ఉన్న 5 గురు ప్రధాన నిందితులు ప్రధాన నిందితుడు వినోద్ తుకారాం ఖుటే పరారీ .. కొత్తగా వేవ్ పేరుతో మోసం చేయాలన్న యత్నం భగ్నం పెట్టుబడి పెడితే పాత డబ్బులు వస్తాయని మళ్లీ మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్న ఏజెంట్లకు పోలీసులు వార్నింగ్ లక్ష్మి గార్డెన్స్ వద్ద పోలీసుల దాడి నిందితుల అరెస్ట్ నిందితుల వద్ద నుండి 10 మొబైల్ ఫోన్లు స్వాధీనం నెలకు 3%-5% రాబడి అంటూ చైన్ సిస్టమ్, రిఫరల్ కమిషన్ పేరుతో డబ్బుల వసూలు ప్రాపర్టీ కొనుగోలు పై 100% క్యాష్బ్యాక్ హామీ, షాపింగ్ పాయింట్లు, రోజువారీ ఆదాయం పేరుతో మోసం నిజమైన వ్యాపారం లేకుండా పిరమిడ్ స్కీమ్ నిర్వహణ. వందల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టి మోసపోయినట్లు అనుమానిస్తున్న పోలీసులు కొనసాగుతున్న విచారణ సోషల్ మీడియా, యాప్ల ద్వారా మోసాలు




పెరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన చేసిన అడిషనల్ ఎస్పీ రమేష్ తక్కువ సమయంలో అధిక లాభాలు అంటూ ఆకర్షణీయ ప్రకటనలకు దూరంగా ఉండాలని చెబుతున్న పోలీసులు. ఈ కేసును నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి,పర్యవేక్షణలో నిందితులను అరెస్ట్ చేసిన నల్గొండ టూ టౌన్ సిఐ వి. రాఘవ రావు, నల్గొండ రూరల్ ఎస్ఐ సైదా బాబు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో గిరిజన సంక్షేమం పై కేంద్రం ప్రశంసలు

-మొదటిపేజీ తరువాయి

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గిరిజన సంక్షేమ పథకాల అమలు, ఐటీడీఏల పనితీరును కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ డైరెక్టర్ డాక్టర్ వర్నాలి దేకా ప్రశంసించారు. ఇక్కడ అమలవుతున్న ఉత్తమ విధానాలను దేశవ్యాప్తంగా వర్తింపజేసే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఇందుకోసం మే నెలలో జాతీయ స్థాయి కార్యశాల నిర్వహించబోతున్నట్లు ఆమె వెల్లడించారు. శనివారం మాసబ్ ట్యాంక్లోని గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లలోని ఐటీడీఏల బలోపేతంపై నిర్వహించిన ఒక రోజు ప్రాంతీయ కార్యశాలకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన యువతకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలు సైతం కల్పించాలని... ఇందుకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సహకారంతో శిక్షణ ఇచ్చి ప్రాంగణ నియామకాలను నిర్వహించాలన్నారు. ఆశ్రమ పాఠశాలల అభివృద్ధి, స్థానిక భాషల్లో ప్రాథమిక విద్య అందించడం ద్వారా గిరిజన విద్యార్థుల్లో మేధోశక్తిని పెంపొందించాలని తీర్మానించారు. పదో తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించిన వారి వ్యూహాలను అన్ని చోట్ల అమలు చేయాలన్నారు. గిరిజన సహకార సంస్థల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్లు, ఎల్పీజీ పంపిణీ కేంద్రాలు తదితరాలను విస్తరించాలని నిర్ణయించారు. అటవీహక్కుల చట్టం సమర్థ అమలు, వలసల నివారణపై క్షేత్రస్థాయి కార్యాచరణ రూపొందించాలన్నారు. ఐటీడీఏలలో కేంద్రీకృత పాలనా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా పరిపాలనలో జాప్యాన్ని నివారించాలని నిర్దేశించారు. సమావేశంలో గిరిజన సంక్షేమశాఖ సంచాలకుడు సంతోష్, అదనపు సంచాలకుడు సర్వేశ్వర్రెడ్డి, టీసీఆర్ అండ్ టీఐ సంచాలకుడు సముజ్వల పాల్గొన్నారు.

# అమ్మ వనంలో భక్త గణం

-వనదుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం
-తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు
-మంజీరాలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు
-వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం





పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 12:(తెలంగాణ పత్రిక)

దేశంలోనే రెండో వనదుర్గా మాత ఆలయంగా.... జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గామాత క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యాస్నానాలు ఆచరించి వన దుర్గాదేవి దర్శనానికి భక్తులు బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుల మధ్య బోనాలు, ఓడిబియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. వన దుర్గమ్మ.. దీవించమ్మ... అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన మంత్రి సీతక్క





-క్వింటాకు ప్రభుత్వ మద్దతు ధర 2400 రూపాయలు


పెద్దగూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్12. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం గాంధీ నగర్ లో ఏర్పాటు చేసిన గిరిజన కో- ఆపరేటివ్ కార్పొరేషన్ (జిసిసి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. మొక్కజొన్న క్వింటాకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2400 రూపాయలుగా నిర్ణయించిందని, కొనుగోలు చేసిన మొక్కజొన్న ప్రతి క్వింటాకు, ప్రతి పైసను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతినా చెల్లిస్తుందని తెలిపారు. రైతులు తొందరపడి మధ్య దళారుల మాటలు విని మోసపోవద్దని, మొక్కజొన్నను ఎలాంటి పరిస్థితులలోనైనా వారికి విక్రయించకూడదని సూచించారు. ఈ కార్యక్రమం లో ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, జిల్లా మండల గ్రామాల సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రభుత్వాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంగళపర్తిలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలం మంగళపర్తి గ్రామంలో ఇంటర్ విద్యార్థి తన ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామానికి చెందిన చాకలి సాయిలు కుటుంబంగతకొద్ది రోజుల క్రితం బతుకుదెరువు కోసం హైదరాబాదులో జీవనం సాగిస్తున్నారు. సాయిలు నాగమణి దంపతులకు కూతురు మహేశ్వరి కొడుకు సాయిరాంలు ఉన్నారు. కొడుకు సాయిరాం హైదరాబాద్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీ గ్రూప్ తీసుకొని పరీక్షలు రాశారు. తన సోదరి మహేశ్వరి వివాహం వారంరోజులు ఉండగాగత ఇటీవలే సాయిలుకుటుంబం స్వగ్రామం మంగళపర్తిలో ఉంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం ఇంటర్ ఫలితాలు వెలువడడంతో సాయిరాం 17 తన రిజల్ట్ చూసుకోగా రెండు సబ్జెక్టులు తప్పి ఇంటర్ లో ఫెయిల్ అయినట్టు రిజల్ట్ రావడంతో మనస్థాపం చెంది ఇంట్లోనే దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులంతాసోదరి వివాహానికి అవసరపడే కొత్త బట్టలు సామాగ్రి తీసుకునేందుకు హైదరాబాద్ వెళ్ళినట్లు గ్రామస్తులు తెలిపారు. వారంలోనే కూతురు పెళ్లి ఉన్న ఒక కుమారుడుచదువులో ఫెయిల్ తనువు చాలించడంతో కుటుంబ సభ్యుల బంధువుల రోదనలు మిన్నంటాయి. ఉన్న ఒక కొడుకు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని గ్రామ సర్పంచ్ సంధ్యా రామకృష్ణారావు కుటుంబ సభ్యులు ఓదార్చి మనోధైర్యాన్ని నింపారు.



# రాష్ట్రస్థాయి -- జిల్లాస్థాయి ర్యాంకులతో బాన్సువాడ కళాశాలబాలికల హవా

కామారెడ్డి, ఏప్రిల్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి ర్యాంకులను సాధించారు. తమ కృషి, పట్టుదల, నియమ నిష్టలతో చదువుకుని అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాల గౌరవాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆసద్ ఫారూఖ్, అధ్యాపకులు విద్యార్థినిలను అభినందించారు. మొదటి సంవత్సరం ఫలితాలు, గంగోత్రి -- కంప్యూటర్ సైన్స్ -- 496/500 రాష్ట్రస్థాయి ర్యాంక్, శివాని -- కంప్యూటర్ సైన్స్ -- 491/500 రాష్ట్రస్థాయి ర్యాంక్, నిఖిత -- కంప్యూటర్ సైన్స్ -- 488/500 జిల్లాస్థాయి ర్యాంక్, నందిని -- MPHW(F) -- 479/500, లక్ష్మి -- HEC -- 476/500, దీవెన -- MLT -- 473/500, మధుప్రియ -- CEC -- 454/500, నగస్వి -- BPC -- 419/440, శ్రీవర్ష -- MPC -- 413/470, ద్వితీయ సంవత్సరం ఫలితాలు, రాథోడ్ త్రిష -- MPHW(F) -- 978/1000 జిల్లాస్థాయి ర్యాంక్, అర్చన -- MPHW (F) -- 975/1000, అశ్విని -- MPHW (F) -- 975/1000, సామ్కి -- MLT -- 972/1000, రాఘవి -- కంప్యూటర్ సైన్స్ -- 962/1000, శ్రావణి -- BPC -- 917/1000, పుష్ప -- HEC -- 914/1000, అలీషా మహేక్ -- CEC -- 877/1000, పూజ -- 749/1000 అనేకమంది విద్యార్థినిలు చక్కటి ప్రతిభ కనబరిచి అత్యధిక శాతంతో ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. అధ్యాపకుల కృషి, విద్యార్థినిల పట్టుదల, తల్లిదండ్రుల మద్దతుతో. ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలల ప్రతిష్టను మరింత పెంచిన. ఈ విజయాలు అందరికీ ప్రేరణగా నిలుస్తున్నాయి.

# టెన్త్ అయిపోయిన విద్యార్థులు అడ్వాన్స్ ఇంటర్ బేసిక్స్ నేర్చుకోవాలి

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 12:(తెలంగాణ పత్రిక):-

ఎంతో కష్టపడి చదివి టెన్త్ క్లాస్ పూర్తి చేసుకున్నా విద్యార్థులు సమయం వృధా చేయకుండా అడ్వాన్స్ ఇంటర్ జె.ఈ. ఈ మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ల లో అడ్వాన్స్ సంబంధించిన బేసిక్స్ నేర్చుకోవాలని సజ్జల వినోబారెడ్డి అన్నారు. ఎంతో మంది విద్యార్థులను జీరో నుండి హీరోలు గా మార్చిన ఆచార్య ఐఐటి అకాడమీ నిర్వాహకులు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు చే ఈనెల 15 నుండి టెన్త్ క్లాస్ అయిపోయిన విద్యార్థులకు మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ లలో షార్ట్ టర్మ్ కోచింగ్ నిర్వహించబడుతుందని. ఈ అవకాశాన్ని పదవ తరగతి అయిపోయిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 9848418201కాల్ చేసి తమ యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

# ఇంటర్ ఫలితాల్లో జిల్లాలో బాలికలే పైచేయి

కామారెడ్డి, ఏప్రిల్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు వెల్లడయ్యాయి. కామారెడ్డి జిల్లాలో వెల్లడైన ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. జిల్లాలో ఇంటర్ ఫస్టియర్లో జనరల్, ఒకేషనల్ కలిపి మొత్తం 4,89,123 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 3,23,807 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. 66.20 ఉత్తీర్ణత శాతం నమోదైంది. ద్వితీయ సంవత్సరం 5,07,948 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో 3,58,490 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కాగా70.58 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ప్రథమ సంవత్సరంలో మొత్తం 2,49,110 మంది బాలికలు పరీక్షలు రాయగా 1,85,331 మంది పాసయ్యారు. 74.40 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇక బాలురు 2,40,013 మంది పరీక్షలు రాయగా 1,38,475 మంది ఉత్తీర్ణులయ్యారు. 57.69 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ద్వితీయ సంవత్సరంలో 2,54,050 మంది బాలికలు పరీక్షలు రాయగా 1,99,813 మంది ఉత్తీర్ణత సాధించారు. 78.65 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 2,53,898 మంది బాలురు పరీక్షలు రాయగా 1,58,677 మంది పాసయ్యారు. 62.50 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి దయాకర్ రావు



దేవరుప్పుల, ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక):

మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పంతం లక్ష్మి, సోమయ్యల కూతురు వివాహ వేడుకలకు ఆదివారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు ప్రగతి సురేష్ లను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి తో పాటు పార్టీ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, మాజీ ఎంపీటీసీ దుబ్బాక కవిత రత్నాకర్, రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్, ఉప సర్పంచ్ నక్క కొమరయ్య, శీతాల గట్టయ్య, పెద్ది రవీందర్, బస్వ వెంకన్న, కాశబోయిన యాకయ్య, ఖమ్మంపాటి అశోక్, దేవరుప్పుల మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, యూత్, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్



కామారెడ్డి, ఏప్రిల్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో గల ఫంక్షన్ హాల్లో జరిగిన పన్యాల స్వరూప బాల్ రెడ్డి దంపతుల కుమారుడు వినీత్ రెడ్డి వివాహము చందనతో జరిగింది. ఆదివారం దోమకొండలో నిర్వహించిన వివాహ విందు కార్యక్రమంలో స్థానిక మాజీ జడ్పిటిసి తీయల తిరుమల్ గౌడ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ పండ్యాల నాగరాజు రెడ్డి, పాత్రికేయులు ముదాం శివశంకర్, రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ఐదో రోజుకు చేరిన విద్యుత్ ఆర్టిజన్ , పీస్ రేట్ కార్మికుల సమ్మె

మిర్యాలగూడ ప్రతినిధి //ఏప్రిల్ 12:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికుల నిరవధిక సమ్మె ఆదివారం ఐదవ రోజు. మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ ఆర్టిజన్ ఉద్యోగుల టివిఎఇ జేఏసీ ఆధ్వర్యంలో సిబ్బంది తమ విధులు భహిష్కరించి విద్యుత్తు కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ మిర్యాలగూడ కార్యదర్శి నర్సింగ్ రాము అధ్యక్షుడు నెమలి ఆదిరెడ్డి మాట్లాడుతూ విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని, ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరారు. విద్యుత్ సంస్థలో అన్ని రకాల అర్హతలు కలిగి ఉండి కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారిని సంస్థలో విలీనం చేయాలని కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ హాలియా సబ్ డివిజన్ నాయకులు బైరం అశోక్, వల్లంపట్ల మధు ,గాలీబ్ సాబ్, ఆనంద్, లలిత, సరిత, ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా అధ్యక్షులు యన్ జగదీష్ చంద్ర, టాప్రా డివిజన్ కార్యదర్శి పి. క్రిష్ణమూర్తి, జె.వి.వి. నాయకులు రమణారెడ్డి, సి.ఐ.టి.యు. నాయకులు సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ఇంటర్లో మెరిసిన పల్లె ఆణిముత్యాలు

**-అభినందనలు తెలిపిన ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్..**

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 12 ( తెలంగాణ పత్రిక).

తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో గన్ముకుల మోడల్ స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. వీణవంక మండలం మల్లన్నపల్లె గ్రామానికి చెందిన గాజుల సదయ్య-శారదల కూతురు గాజుల సుష్మిత ఇంటర్మీడియట్ ఘన్ముక్ల మోడల్ స్కూల్లో చదివి ఎంపీసీ విభాగంలో 944 మార్కులుసాధించగా, వీణవంక మండలం ఎల్బాక గ్రామానికి చెందిన బొట్ల శంకరయ్య-రాజేశ్వరి ల కూతురు బొట్ల అక్షిత ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో 787 మార్కులు సాధించగా, మామిడాలపల్లి గ్రామానికి చెందిన ఐలవేని సంపత్ -స్వప్న ల కూతురు ఐలవేనీ అమూల్య ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో 729 మార్కులు సాధించి, సీనియర్ ఇంటర్ ఫలితాలు విజయ కేతనం ఎగరవేశారు. ఇంటర్మీడియట్ ప్రధమ, ద్వితీయ సంవత్సరంలో విజయం సాధించిన విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ అభినందించారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

దేవరుప్పుల, ఏప్రిల్ 12 (తెలంగాణ పత్రిక):



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో దినేష్ కుమార్ ఎంపీసీ లో 1000మార్కులకు గాను 947 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు. అదేవిధంగా కళాశాలకు చెందిన విద్యార్థిని వి. మైత్రి 888 మార్కులు సాధించింది. అదేవిధంగా బైపీసీలో బి. సౌమ్య 736, బి. సంఘవి 730 మార్కులు సాధించారు. సి ఈ సి లో పావని 622, పి. స్ఫూర్తి 617 మార్కులు సాధించారు. ఏ అండ్ టీ లో బి. ప్రశాంత్ 855, ఎం ఎల్ టి లో ఇ. శివాని 932, ఎం పి హెచ్ డబ్ల్యు లో కె. మౌనిక 915 మార్కులు సాధించినట్టు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ భాస్కర్ వెల్లడించారు.

## విలాసాగర్‌లో గృహప్రవేశం సందర్భంగా లబ్ధిదారులకు సన్మానం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి విలాసాగర్ గ్రామంలో రాపర్తి హారిక భర్త గణేష్ , కొంకటి రాధా భర్త శ్రీనివాస్ గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య వారికి చిరు సన్మానం చేశారు.గత 25 సంవత్సరాలుగా రేకుల షెడ్డులో నివసిస్తున్న వీరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఇల్లు త్వరగా పూర్తి కావడంపై సంతోషం వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.అలాగే, ఈ అవకాశాన్ని కల్పించిన చొప్పదండి ఎమ్మెల్యే మరియు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రుద్రూర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-ఐకెపి ఆధ్వర్యంలో.**

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12.




రుద్రూర్ మండల కేంద్రంలో గ్రామ సంఘంలో యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత ఏఎంసి చైర్మన్ కులకర్ణి సురేష్ బాబా కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన "ఏ "గ్రేడ్ రకానికి 2389 రూపాయలు "బి" గ్రేడ్ రకానికి 2369 రూపాయలు మద్దతు ధర ప్రకటించడం జరిగిందన్నారు. దళారులను నమ్మి ప్రైవేటు వ్యక్తులకు ధాన్యాన్ని విక్రయించరాదని రైతులకు తెలిపారు. రైతులందరూ నాణ్యమైన ధాన్యాన్ని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించారు . ఈ కార్యక్రమంలో రుద్రూర్ ఉపసర్పంచ్ నిస్సార్ ఏఎంసీ డైరెక్టర్లు మండల సమాఖ్య అధ్యక్షురాలు ద్రౌపతి గ్రామ సంఘం అధ్యక్షురాలు ప్రేమల ఏపిఎం బసవంతరావు సిసి గంగారం సిఏలు లావణ్య స్వరూప కమల సాయిబాబా గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత - ప్రతి ఒక్కరి బాధ్యత

**-కొత్తగూడ, గంగారం ల ఎస్సైలు రాజ్ కుమార్, రవి కుమార్ లు**
**-రేపటి నుంచే జిల్లావ్యాప్తంగా 'అర్రివ్ అలీవ్ - 2026' వారోత్సవాలు**
**-నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్12(తెలంగాణ పత్రిక

మహబూబాబాద్ జిల్లా, రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల వల్లనే సాధ్యం కాదని, ఇందులో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అత్యంత కీలకమని కొత్తగూడ, గంగారం ఎస్సై లు రాజ్ కుమార్, రవికుమార్ లు అన్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారానే ప్రాణ నష్టాన్ని అరికట్ట వచ్చని స్పష్టం చేశారు. ఈనెల 13 నుండి 18 వరకు ప్రత్యేక డ్రైవ్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు, ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ' అర్రివ్ అలీవ్ - 2026' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్సై లు తెలిపారు. ఈ ఆరు రోజుల పాటు రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం తో పాటు, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచనున్నట్లు పేర్కొన్నారు.




ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ఇది పోలీసుల కోసం కాదు, మీ ప్రాణ రక్షణ కోసమేనని గుర్తించాలి. మద్యం సేవించి వాహనం నడపరాదు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని, మద్యం సేవించి వాహనం నడిపితే వాహనాల సీజ్ తో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా చిన్న పిల్లలకు వాహనాలు ఇచ్చి తల్లిదండ్రులు ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని సూచించారు. పరిమితికి మించిన వేగంతో ప్రయాణించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని




కోరారు. "మీరు క్షేమంగా ఇంటికి చేరుకోవడమే పోలీసుల లక్ష్యం అన్నారు. అర్రివ్ అలీవ్' కార్యక్రమాన్ని విజయవంతం చేసి, మహబూబాబాద్ జిల్లాను ప్రమాద రహితంగా మార్చడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలి" అని కొత్తగూడ, గంగారం ఎస్సై లు రాజ్ కుమార్, రవికుమార్ లు కోరారు .

## నేత్రదానం చేసిన కుటుంబానికి అభినందనలు

**-సదాశయ ఫౌండేషన్**

ఆత్మకూర్: ఏప్రిల్ 12, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన గోవిందు కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి ఇద్దరికి చూపు ప్రసాదించారు. సదాశయ ఫౌండేషన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు కుమారస్వామి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి ఈ దాతృత్వ కార్యక్రమం నిర్వహించారు.దసదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు శంకర్‌రావు, ఉమ్మడి కోఆర్డినేటర్ దళపతి ఆధ్వర్యంలో ఎల్‌వీపీ టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్రాలు సేకరించి హైదరాబాద్ ఐ ఆసుపత్రికి పంపించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులు లక్ష్మి, రవి--జ్యోతి, రామస్వామి--మల్లమ్మ, కుమారస్వామి--కవిత, కోమల--కొమురయ్య, లలిత--కొమురయ్యలను ఫౌండేషన్ నాయకులు అభినందించారు. ఆరోగ్యంగా ఉన్నవారు మృతి చెందిన తరువాత నేత్రదానం చేస్తే మరో ఇద్దరికి కంటి చూపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి




లింగమూర్తి, జిల్లా అధ్యక్షుడు వేణుమాధవ్, ఉపాధ్యక్షులు రాంచంద్రారెడ్డి, సంపత్, సలహాదారులు పురుషోత్తం, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి కల ఇందిరమ్మ ఇండ్లతో సహకారమయ్యే ఈవేళ

**-నూతన గృహ ప్రవేశాలకు హాజరైన వొడితల ప్రణవ్...**

హుజురాబాద్/వీణవంకప్రతినిధి,ఏప్రిల్12(తెలంగాణపత్రిక).

ఏళ్ల సొంతింటి కల నెరవేరుతున్న తరుణంలో ఆదివారం పలు మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో లబ్ధిదారులు భావోద్వేగం చెందారు.హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని గ్రామాల్లో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు ఘనంగా జరిగాయి.ఏప్రిల్ చివరి వారంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లసొంతింటి కల అనేది ప్రతి పేదవాడి కల అని అలాంటి కలను కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తుందని, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో నిహుజురాబాద్, వీణవంక మండల పరిధిలోనీ వల్భాపూర్, జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం, కొత్తపల్లి, ఇల్లందకుంట మండల పరిధిలోనికనగర్తి, కమలాపూర్ మండల పరిధిలోని



లక్ష్మీపూర్,గోపాల్ పూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలకు ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారులు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. జీవితంలో ఇళ్లు కట్టుకుంటామా లేదా అని ఆందోళన చెందామని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి దశలోనే మాకు ఇళ్లు మంజూరు చేసిందని మా కలలకు జీవం పోసిన కాంగ్రెస్ పార్టీకి,ఇంచార్జి వొడితల ప్రణవ్ కు ప్రత్యేకంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన ప్రతి పేదవాడి



ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఏప్రిల్ చివరి మాసంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుడుతున్నామని దీని ద్వారా మరింత మంది లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవాలనే కోరిక నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మండల, పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కొత్తగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

పెద్దగూడూరు/ కొత్తగూడ/ గంగారం ఏప్రిల్12.(తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరంలో 78.36%, ఇంటర్ ద్వితీయ సంవత్సరం 90.70% ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సర ఫలితాలు:- భూక్య అనూష -416/470(ఎంపీసీ ), జి. సాయి కిరణ్ - 408/470 (ఎంపీసీ), తేజావత్ యాకూబ్ - 407/470 (ఎంపీసీ), బానోత్ సౌజన్య - 398/440 (బీపీసీ), కుంజ ప్రవళిక - 394/440 (బీపీసీ). ద్వితీయ సంవత్సర ఫలితాలు:- బానోత్ దీపిక - 964 (బీపీసీ), లునావత్ యశ్వంత్ - 935 (ఎంపీసీ), గుగ్రం వైష్ణవి - 902 (బీపీసీ), బానోత్ దివ్య - 894 (బీపీసీ), ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన బోధన అందించడం వల్లే, గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇంతటి ప్రతిభ కనబరుస్తున్నారని, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఘన విజయంపై కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.



# ఇంటర్ ఫలితాలలో గురుకుల విద్యార్థినీల సత్తా

**-ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా నిలుస్తున్న ప్రభుత్వ గురుకులాలు.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 12:

ములుగుజిల్లాఏటూరునాగారం మండలంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ బాలికల గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థినీలు ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచి మరోసారి ప్రభుత్వ గురుకులాల ప్రతిష్టను చాటిచెప్పారు. నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వంతో ఈ విద్యాసంస్థలు ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా నిలుస్తున్నాయి. ఆదివారం విడుదలైన ఫలితాలలో బైపీసీ విద్యార్థిని చిదురాల వెన్నెల 938 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. ఎంపీసీ విభాగంలో పూనెం పూజిత 925 మార్కులతో ద్వితీయ స్థానం, సీఈసీ విభాగంలో ఎట్టి స్పందన 849 మార్కులతో తృతీయ స్థానం పొందారు. అలాగే ఒకేషనల్ కోర్సుల్లో విశేష ప్రతిభ కనబరిచిన పెనక సృజన 958 మార్కులతో ప్రథమ స్థానం, కే. శ్రీవాణి 953 మార్కులతో విశిష్ట ఫలితాలు సాధించారు.



ప్రస్తుత పరిస్థితుల్లో సాధారణ (జనరల్) కోర్సులతో పోలిస్తే ఒకేషనల్ కోర్సులకు ఎక్కువ ఆదరణ పెరుగుతోందని, ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ కోర్సుల్లో అధిక శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం విశేషంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీలను కళాశాల సిబ్బంది అభినందించారు. వారు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. విమల మాట్లాడుతూ, ప్రభుత్వ గురుకులాలలో అందుతున్న నాణ్యమైన విద్యతో విద్యార్థులు ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాళ్లు వైస్ ప్రిన్సిపాల్ డి.భూలక్ష్మి , కె.అనిత, ఎన్. రజిత, కే. మనిత, వి. సుజాత, వీ. సరిత, వి. లాస్య, కావ్యశ్రీ, టీ. కావ్య, ఎం.జమున, రేష్మా, ఆర్. నర్సమ్మ , వీరన్న, కృష్ణాలాల్, బద్రు, పాల్గొన్నారు.



# అన్ని తానై ప్రజలకు అండగా శంకరాజుపల్లి సర్పంచ్ దేవులపల్లి విజయ్ కుమార్

**-వార్డ్ సభ్యురాలి సమక్షంలో నీటి సమస్య పరిష్కారం.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 12:

శంకరాజుపల్లి గ్రామంలో తీవ్ర వేసవి కారణంగా తాగునీటి కొరత ఏర్పడిన నేపథ్యంలో, గ్రామ సర్పంచ్ దేవులపల్లి విజయ్ కుమార్ ప్రజల ఇబ్బందులను దగ్గరగా గుర్తించి స్వయంగా చర్యలు చేపట్టారు. మండుతున్న ఎండలోనూ వెనుకడుగు వేయకుండా, గ్రామంలోని పాడైన నల్లాలు (ట్యాపులు) మరియు పైప్‌లైన్ సమస్యలను స్వయంగా పరిశీలించి మరమ్మత్తులు చేపట్టడం విశేషం. ఈ కార్యక్రమం 6వ వార్డ్ సభ్యురాలు శ్రీలత-నీలాద్రి సమక్షంలో కొనసాగింది. గ్రామ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఇద్దరూ కలిసి కృషి చేయడం గమనార్హం. సాధారణంగా అధికారులపై ఆధారపడే సమయంలో, సర్పంచ్ గారు స్వయంగా పనిలోకి దిగి ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించడం గ్రామ



ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. గ్రామ ప్రజలు కూడా వారి సేవాభావాన్ని ప్రశంసిస్తూ,"ఇలాంటి నాయకత్వం ఉంటే సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయి" అని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి ఇంటికి తాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకుంటామని సర్పంచ్ దేవులపల్లి విజయ్ కుమార్ గారు తెలిపారు. గ్రామంలో నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు కొనసాగుతున్నాయని ఆయన చెప్పారు. ప్రజలకు సేవే లక్ష్యంగా పనిచేస్తున్న సర్పంచ్ మరియు వార్డ్



సభ్యురాలికి గ్రామ ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# ఇంటర్ ప్రథమ సంవత్సరంలో స్టేట్ సెకండ్ ర్యాంక్లు సాధించిన శెట్టిపల్లి మోక్షిత, మల్లిశెట్టి ధన తేజస్విని

దమ్మపేట తెలంగాణ పత్రిక(ఏప్రిల్ 12)

ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో దమ్మపేట మండలం, అప్పారావుపేట గ్రామంకు చెందిన శెట్టిపల్లి మోక్షిత, మొద్దులగూడెం గ్రామంకు చెందిన మల్లిశెట్టి ధన తేజస్విని లు వి.కే.డి.వి.ఎస్ జూనియర్ కళాశాలలో చదువుతున్నారు. ఆదివారం విడుదల చేసిన తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో ఇద్దరూ విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో రెండోవ ర్యాంకులు సాధించారు. శెట్టిపల్లి మోక్షిత హాల్ టికెట్ నెం. 2644107333, ఎం.పి.సి విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించింది. మల్లిశెట్టి ధన తేజస్విని హాల్ టికెట్ నెం. 2644107386, బై.పి.సి విభాగంలో 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా శెట్టిపల్లి మోక్షిత తల్లితండ్రులు తండ్రి సురేష్ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ లో ల్యాబ్ అసిస్టెంట్, తల్లి గృహిణి సుధారాణి, మల్లిశెట్టి ధన తేజస్విని తండ్రి వ్యవసాయదారుడు మల్లిశెట్టి రాంబాబు, గృహిణి సుశీల తమ కుమార్తెలనున చదువు విషయంలో కష్టపడి చదివిస్తున్నందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్ వెలుగోటి శేషబాబు మరియు సిబ్బంది, బంధుమిత్రులు, గ్రామస్తులు అభినందించారు. భవిష్యత్తులో వీరు ఇరువురు



మల్లిశెట్టి ధన తేజస్విని



శెట్టిపల్లి మోక్షిత

విద్యలో రాణించి దేశానికి గర్వకారణం అయ్యే స్థాయికి చేరాలి అని పలువురు ప్రశంసలు తెలియజేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 55 శాతం ఉత్తీర్ణత



**-గతం లో 72 శాతం.. నేడు 55 శాతం**

పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 12:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల కేంద్రమైన పాపన్నపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలు తలకిందులు అయ్యాయి... గత ఏడాది ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 72 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి



మెరుగైన ఫలితాలను కైవసం చేసుకున్నారు.. కానీ ఈ ఏడాది కేవలం 55 శాతం మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు... దీనితో ఉత్తీర్ణశాతం పూర్తిగా పడిపోయింది... గత ఏడాది కళాశాలలో ఔటు సోర్సింగ్ అధ్యాపకులు ఉండేది.. ప్రభుత్వం వారిని తొలగించి పర్మినెంట్ అధ్యాపకులను నియమించినప్పటికీ ఫలితాలను రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు మెండుగా ఉన్నాయి... ఈ ఏడాది సెకండ్ ఇయర్ 141 మంది పరీక్ష వ్రాయగా 77 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో మెఘావత్ సుజాత బైపిసి 888/1000., షాకెర ఎంపీసీ 867/1000 , కుర్మ వైష్ణవి బి పి సి 843/1000, పి.జ్యోతి సిఇసి 811/1000 టాపర్స్ గా నిలిచారు. అలాగే ప్రథమ సంవత్సరం లో 202 మంది పరీక్ష వ్రాయగా 113 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ పి. రమేశ్ 391/470. బిపిసి షాబొద్దీన్ 345/440, సిఇసి జి. రఘువీర్ 320/500. తో టాపర్ గా నిలిశారు....



# ఈతకు వెళ్లి బాలుడి మృతి

కామారెడ్డి ఏప్రిల్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని టేక్రియాల్ గ్రామానికి చెందిన కుర్మ రాకేష్ (15) గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ప్రస్తుతం పరీక్షలు కొనసాగుతున్నాయి. అయితే ఆదివారం కావడంతో మరో ఇద్దరు మిత్రులతో కలిసి గొర్లు మేపడానికి వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో ఎండ తాకిడికి చెరువులో ఈత కొట్టడానికి ముగ్గురు దిగారు. ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు రాకేష్ చెరువులో ఉన్న గుంతలో ఊపిరాడక మృతి చెందాడు. బాలుడి మృతితో కుటుంబం విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాకేష్ తల్లి స్వప్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు ముఖ్య గమనిక గుర్తు తెలియని వ్యక్తుల బారిన పడొద్దు అప్రమత్తంగా ఉండండి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు ముఖ్య గమనిక కొంత మంది గుర్తు తెలియని వ్యక్తుల గుంపుగా ఏర్పడి తాము ప్రభుత్వ అధికారులమని జనాభా లెక్కల (జవఅంబం) సర్వే నిర్వహిస్తున్నామని చెప్పుకుంటూ ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళను లక్ష్యంగా చేసుకుని నీళ్లు కావాలని చెప్పి ఇంట్లోకి ప్రవేశించి, ఆమె చేతులు, కాళ్లు కట్టేసి,సుమారు 5 తులాల బంగారం, 68 తులాల వెండి ఆభరణాలను దోచుకున్నా సంఘటన నిజామాబాద్ జిల్లా బోధన్ లో జరిగింది. ఈలాంటి సంఘటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రస్తుతం ఎలాంటి అధికారిక జనాభా లెక్కల సర్వే జరుగడం లేదని ప్రజలు గమనించాలి. ప్రజలకు ముఖ్య సూచనలు. ప్రభుత్వ అధికారులమని చెప్పుకునే వ్యక్తులను సరైన ఐడీ కార్డులు పరిశీలించిన తరువాత మాత్రమే ఇంట్లోకి అనుమతించండి.ప్రస్తుతం ఎలాంటి జనాభా లెక్కల సర్వే జరుగడం లేదని గుర్తుంచుకోండి.గ్రామాలు, పట్టణాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 / 112 కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి.ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు మరింత అప్రమత్తంగా ఉండండి.

# మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహ ప్రవేశం

**-పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసల గూడెంలో ఇందిరమ్మ నూతన గృహప్రవేశం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టి లబ్ధిదారునికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా ఈరోజు బరిగేల సుమలత నూతన గృహప్రవేశం చేస్తున్న సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో రిబ్బను కట్ చేయించి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కానుక నూతన పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందని తెలిపారు ఇందిరమ్మ గృహ లబ్ధిదారాలు సుమలత మాట్లాడుతూ తనకు ఇల్లు మంజూరు చేసి గూడు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటానని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్ లక్కం నాంపల్లి జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్యాల రాజ్ వీర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ గౌరీ శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, బంగ్లా రాజు గౌడ్ గొల్ల నిశాంత్ దోసల రామచంద్రం బంటు ప్రసాద్ మాజీ సర్పంచ్ అక్క పెళ్లిబాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గద్దపాక కు బస్సును పునః ప్రారంభించాలని మంత్రిని కోరిన బొంతుపల్లి సర్పంచ్ సంపత్ యాదవ్..

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 12(తెలంగాణ పత్రిక ).

వీణవంక మండలం లోని బొంతుపల్లి గ్రామం గుండా గద్దపాక వరకు బస్సు పునః ప్రారంభం చేయాలని బొంతుపల్లి సర్పంచ్ కోరారు. ఆదివారం సర్పంచ్ ఆధ్వర్యంలో పలువురు రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిశారు. జమ్మికుంట నుండీ బొంతుపల్లి, గద్దపాక బస్ నడిచేదని, కరోనా సమయంలో నిలిపివేసారని, అట్టి బస్ సర్వీస్ ను జమ్మికుంట నుండీ వల్బపూర్, వీణవంక, రెడ్డిపల్లి,ఘన్ముక్ల మీదుగా బొంతుపల్లి -గద్దపాక బస్సు సర్వీసును జమ్మికుంట రైల్వే సమయాలకు అనుకూలంగా, కరోనాకన్నా ముందు ఉన్నట్లు ఐదు ట్రిప్పులు కాకున్నా మూడు ట్రిప్పులు ఐనా జమ్మికుంట నుండి గద్దపాక వరకు బస్ సర్వీస్ పునః ప్రారంభించాలని బావు సంపత్ కోరారు.అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని, ఇట్టి విషయాన్ని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు దృష్టిలో , డిపో మేనేజర్ దృష్టికి తీసుకుపోయాం అన్నారు. సర్పంచ్ తో పాటు బొంతుపల్లి మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి, కర్ర నర్సింహా రెడ్డి, తాటికొండ వెంకన్న తదితరులు కలిశారు.



## ఇంటర్లో రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంక్ సాధించిన కామారెడ్డి విద్యార్థిని అనన్య

కామారెడ్డి , ఏప్రిల్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి కి చెందిన మున్నంఅనన్య పట్టణంలోని వి ఆర్ కె కళాశాల సంస్థల్లో ఇంటర్ చదువుతోంది ఆదివారం ఇంటర్ బోర్డ్ ప్రకటించిన ఫలితాల్లో సీఈసీ గ్రూపు నుంచి 1000 మార్కుల కు గాను 982 మార్కు సాధించింది రాష్ట్రంలో మూడవ ర్యాంక్ సాధించింది రాష్ట్ర టాపర్ కు 985 మార్కు వచ్చాయి ఇంటర్ ప్రథమ సంవత్సరంలోను స్టేట్ లో రెండవ ర్యాంక్ సాధించింది లక్ష్యంగా తాను సీఈసీ ను ఏంచుకొని శ్రమిస్తున్నట్లు ఈ సందర్భంగా అనన్య తెలిపింది అనన్య తండ్రి మున్నం.శ్రవణ్ కుమార్ 25 ఏల్లుగా సీనియర్ జర్నలిస్ట్ గా పని చేస్తున్నారు తల్లి మున్నం.రాధ గృహిణి తమ బిడ్డ ఇంటర్ లో అనుకున్న స్థాయిలో మార్క్ లు ర్యాంక్ ను సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు తమ కూతురు ఐఏఎస్లక్ష్యంగా కష్టపడి చదువుతొందని తన లక్ష్యం చేరుకొనేలా వెన్నంటి తోడ్పాటు నిస్తామని ఈ సందర్భంగా చెప్పారు.తమ పెద్ద కూతురు నిహారిక సైతం ఎస్సార్ కివిద్యసంస్తల్లో చదివి ఇంటర్ ఎంపీసీలో 950 పైగా మార్క్ లు సాధించి ఎంసెట్ లో మంచి ర్యాంక్ సాధించి నల్లమల్లారెడ్డి కాలెజిలొ ఫ్రీ సీట్ సాధించి సిఎస్సిలొ ఇంటర్ సెకండ్ ఈయర్ చదువుతోంది తమ ఇద్దరు కూతుల్లు అనుకున్న లక్ష్యాల వైపు సాగుతుండడం పట్ల తల్లి తండ్రులు ఆనందం వ్యక్తం చేశారు కళాశాల యజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 12, తెలంగాణ పత్రిక

మీ కష్టపడి చదివిన ఫలితంగా ఈ విజయాన్ని అందుకున్నారు. మీ పట్టుదల, క్రమశిక్షణ మీ భవిష్యత్తులో ఇంకా పెద్ద విజయాలకు దారి చూపుతాయి. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ, మీ లక్ష్యాలను సాధించండి.మీ తల్లిదండ్రులు, గురువులు గర్వపడేలా చేసినందుకు అభినందనలు. మీ జీవిత ప్రయాణం విజయవంతంగా, ఆనందంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. మీకు మరిన్ని విజయాలు దక్కాలని ఆశిస్తూ... ఆల్ ది బెస్ట్! ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదల అయినవి కావున విద్యార్థులు ఫెయిల్ అయినా,ర్యాంకులు రాకున్నా పక్కింటి వారితో, ర్యాంకులు వచ్చిన వారితో, పోలుస్తూ దయచేసి వారి చిన్న మనసును గాయ పరచకండి. వారిని హక్కున చేర్చుకుని మళ్ళీ పరీక్షలు ఉన్నవి వాటికి సిద్ధం అయ్యేలా ధైర్యాన్ని ఇద్దాం.అప్పుడే మన పిల్లలకు మనము చేయూత ఇచ్చినట్లు మరియు వారికి కొండంత అండగా ఉందాం.

## ఆర్టిజన్ ,అన్మాండ్, మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

-సిఐటియు కామారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్



కామారెడ్డి ,ఏప్రిల్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఆర్టిజన్ కార్మికులతో చర్చించి తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ ముదాం అరుణ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్ ఈ కార్యాలయం ముందు సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న ఆర్టిజన్ కార్మికులను కలిసి మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేస్తామని, విద్యార్హతను బట్టి ఉద్యోగాలు కల్పిస్తామని, స్పాట్ బిల్లర్లకు జీవో నంబర్ 11 ప్రకారం వేతనాలు అందజేస్తామని తదితర అనేక రకాల హామీలు ఇచ్చిందన్నారు. కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇంకా సమస్యల పరిష్కరించకుండా ఆర్టిజన్లతో వెట్టి చాకిరీ చేయించడం సరైనది కాదన్నారు. కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మె గురించి,వారిని పిలిచి మాట్లాడకుండా సమస్య పరిష్కరించకుండా పర్మినెంట్ ఉద్యోగులతో పనులు చేయిస్తూ సమ్మె నిర్వీర్యానికి ప్రయత్నించడం అన్యాయం అన్నారు. తక్షణమే ఆర్టిజన్ల ను చర్చలకు ఆహ్వానించి వారి సమస్యలను పరిష్కరించాలని వారి సమస్యల పరిష్కారం అయ్యేదాకా వారికి అండగా సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని వారు చేసే కార్యక్రమాలలో భాగస్వామ్యమవుతామని తెలిపారు. సమ్మెలో సునీల్ నాంపల్లి రవి ప్రతాప్ రాజు స్వామి కిరణ్ రఘు సాగర్ సిఐటియు నాయకులు మరియు ఆర్టిజన్ అన్మాండ్ మీటర్ రీడింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నూర్జహాన్ మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటు

-సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

కామారెడ్డి , ఏప్రిల్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



సిఐటియు నిజామాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నూర్జహాన్ (43) అనారోగ్యంతో నిజామాబాద్ పట్టణంలోని వెల్నెస్ హాస్పిటల్లో శనివారం ఊపిరితిత్తుల సమస్య, గుండెపోటుతో మృతి చెందారు. ఈరోజు తన స్వస్థలం కామారెడ్డి జిల్లా బాన్సువాడలో కార్యక్రమశీ నిర్వహించడం జరిగింది. నూర్జహాన్ మరణం కార్మిక, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు. నూర్జహాన్ మృతి పట్ల సిఐటియు కామారెడ్డి జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. ఈరోజు బాన్సువాడలో జరిగిన అంతిమ యాత్ర కార్యక్రమంలో భాగంగా పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా సిఐటి యొక్క కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ నూర్జహాన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నాయకురాలు, జిల్లాలో బీడీ కార్మికులు, అంగన్వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామ పంచాయితీ, మున్సిపల్, ఎలక్ట్రిసిటీ, మిషన్ భగీరథ తదితర కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాటాలు సమరశీలంగా నడిపిన మిలిటెంట్ నాయకురాలు. అన్నిరకాల కార్మికులను ఐక్యంగా సంఘటితం చేయడంలో నూర్జహాన్ పాత్ర మరువలేనిది. ఆమె కార్మిక హక్కులు, రక్షణ కోసం అనేక ఉద్యమాలు నడిపింది. నూర్జహాన్ మరణం నిజామాబాద్ జిల్లా కార్మికవర్గానికి, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. నిజామాబాద్ ట్రేడ్ యూనియన్, ప్రజాతంత్ర ఉద్యమాల నిర్మాణంలో కామ్రేడ్ నూర్జహాన్ ముఖ్యమైన పాత్ర నిర్వహించారని అన్నారు. నూర్జహాన్ చిన్ననాటి నుండే వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలకు ఆకర్షితురాలై అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారు. తన 8 నెలల పసిబిడ్డతో వరంగల్ సెంట్రల్ జైలులో 18 నెలల పాటు జైలు జీవితం కూడా గడిపింది. పేదలకు ఇళ్ళు, ఇండ్ల స్థలాలు కావాలని చేసిన భూ పోరాటంలో కూడా పోలీసుల కేసులు, నిర్భంధాలను సైతం లెక్కచేయకుండా అలుపెరగని పోరాటం చేసింది. కడదాకా తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు పాటు పడింది. కార్మికవర్గానికి, ప్రజా ఉద్యమాలకు ఆమె లేని లోటు తీరనిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నాయకులు వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు మోతి రామ్ నాయక్ అరుణ్ రేణుక బాలమణి దొడ్లమోహన్ రవీందర్ దశరథ్ మంద శ్రీనివాస్ కర్రల సత్యం మహాదేవి గౌరీ పల్లవి మంగాదేవి రాజు కమ్మరి సాయిలు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి ఎరుకల కులస్తులను గుర్తించండి

-తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు.

-మండల అధ్యక్షులుగా జగన్నాథం రాంబాబు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 12:



ఏటూరు నాగారం:ఆదివాసీల ఎరుకల కులస్తులను గుర్తించాలని తెలంగాణ ఆదివాసి ఏరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఎటూర్ నాగారం గిరిజన భవన్ లో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు హాజరై మాట్లాడారు. ఆదివాసి ఎరుకల కులస్తులు బతుకులు దారిద్ర రేఖలు కొనసాగుతున్నాయని తట్టలు బుట్టలు అల్లుకొని కొనసాగించే జీవించే బ్రతుకులు ఎరుకల కులస్తులు అని వారిని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. మే 1న ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామంజపురం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని అన్నారు. జాతరకు వచ్చి ప్రతి ఒక్క కుటుంబం పూజలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత ఎనిమిది సంవత్సరాలు గా జాతరకు రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి ఎరుకల కులస్తులు, భక్తులు హాజరవుతారని వారికి అన్ని రకాల వసతులు కల్పించేలా ఆదివాసి ఎరుకల సంఘం పనిచేస్తుందన్నారు. రామానుజాపూర్ గ్రామ పరిధిలో కాకతీయుల కాలంలో నిర్మించిన ఐదు శివలింగాలతో కూడిన పంచకూటాలయంగా పిలవబడే నాంచారమ్మ ఆలయం ఎంతో విశిష్టమైనదన్నారు. అభివృద్ధి పేరుతో విప్పి కుప్పపెట్టిన ఆలయాన్ని పునర్నిర్మించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు కల్పించేలా అధికారులు పనిచేయాలని కోరారు. మే ఒకటి న జరిగే నాంచారమ్మ జాతరలో ప్రతి ఏడాది భక్తుల సంఖ్య పెరుగుతోందని, నాంచారమ్మ ఆదివాసుల సంప్రదాయాలకు అనుగుణంగా జాతరను నిర్వహిస్తామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎటునాగరం మండల కమిటీ అధ్యక్షులుగా జగన్నాథం రాంబాబు, గౌరవాధ్యక్షులుగా జగన్నాథం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా జగన్నాథం సాగర్, ఉపాధ్యక్షులుగా సాల్ల సాంబయ్య, కోశాధికారిగా కేతుల సారయ్య, సహాయ కార్యదర్శి రేవల్లి కిరణ్, మహిళ మండల అధ్యక్షులుగా శ్రీరాముల సారమ్మ ప్రధాన కార్యదర్శి కేతిరి రజిత ఉపాధ్యక్షులు కేతిరి స్వరూప కోశాధికారి సుల్తాన్ సారమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లకొండ ఎల్లస్వామి, ఉపాధ్యక్షులు మేడ బంగారయ్య, సాల బాబు, మానుపాటి రమేష్, ఓలి సదానందం, పులి సేరు సారయ్య,సుల్తాన్ రాజయ్య, కేతిరి రాములు, రమేష్ సాల రాములు, కెమ్ సర్తి రమేష్ , కేతిరి తిరుపతి తదితరలు పాల్గొన్నారు.

## కొత్తగూడ ప్రభుత్వ కళాశాల టాపర్ భానోత్ దీపిక

-సెకండ్, థర్డ్ ర్యాంకర్లుగా లూనావత్ యశ్వంత్, గుర్రం వైష్ణవి లు

పెద్దగూడూరు/కొత్తగూడ/గంగారంఏప్రిల్12(తెలంగాణ పత్రిక)







మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రైవేట్ కళాశాలకు ధీటుగా, ఉత్తమ ర్యాంకులను సాధించారు. అందులో బీపీసీ సెకండియర్ కు చెందిన భానోత్ దీపిక 964/1000కి మార్కుల్లో మార్కులు సాధించి కళాశాల టాపరుగా నిలిచారు. అదేవిధంగా ఎంపీసీ సెకండ్ ఇయర్ కు చెందిన లూనావత్ యశ్వంత్ 935/1000కి మార్కులు సాధించి రెండవ ర్యాంకును సాధించాడు. అదేవిధంగా బిపిసి సెకండియర్ కు చెందిన గుర్రం వైష్ణవి మూడో ర్యాంకును సాధించి, విద్యలో వారి ఉన్నతమైన ప్రతిభను కనబరిచారు. కొత్తగూడ మండల ప్రభుత్వ కళాశాలకు తెలంగాణ రాష్ట్రంలో ఒక మంచి గుర్తింపుతో పాటుగా వన్నె తెచ్చారు. ఇలాంటి గుర్తింపును తెచ్చిన ఈ విద్యార్థులను కొత్తగూడెం మండల ప్రజలు అధికారులు, ముఖ్యంగా కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు వీరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇస్కబావిగూడెంలో ఘనంగా అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

మాడ్గులపల్లి//నల్గొండ//ఏప్రిల్ 12 :(తెలంగాణ పత్రిక):-






మాడ్గులపల్లి మండలంలోని ఇస్కబావిగూడెం గ్రామంలో ఆదివారం అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతరాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం విగ్రహదాతలు పాలుట్ల బాబయ్య, నిమ్మల నవీన్ రెడ్డి,చీతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు,గ్రామ పుర ప్రముఖులు అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు, మహిళలు యువకులు రైతులు కులమతాలకు ఉచితంగా పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణం లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరికీ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన భారత రాజ్యాంగాన్ని లిఖించి అణగారిన వర్గాల అభ్యున్నతి తోపాటు, సబ్బండ వర్గాల సంక్షేమం అభివృద్ధి హక్కుల సాధన కోసం బి.ఆర్ అంబేద్కర్ అలుపెరుగని పోరాటం చేశారన్నారు. భారత రాజ్యాంగంలో డా. బి.ఆర్ అంబేద్కర్ పొందుపరిచిన హక్కులు బాధ్యతలను తెలుసుకొని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. అందుకు సరైన మార్గం విద్యనేనని ప్రతి ఒక్కరు తమ పిల్లలకు ఆస్తులు అంతస్తులు ఇవ్వలేకపోయినా నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. విద్యతోనే మనందరి ఉద్యోగుల భవిష్యత్తు ఆధారపడి ఉన్నందున ప్రతి ఒక్కరు ఉన్నత విద్యావంతులై అంబేద్కర్ ఆశయ సాధనకు అంకితం కావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు పోతురాజు వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో అంబేద్కర్ రీస్టులు, వక్తలు, అంబటి. నాగయ్య, మండల ఆంజనేయులు, కాశమళ్ళ నాగయ్య, భారత రాజ్యాంగ నిర్మాతడా బి.ఆర్ అంబేద్కర్, విగ్రహావిష్కరణ ఇసుకబావి గూడెం, కమిటి సభ్యులు, సామ పెద్ద వెంకన్న, మేడి. మలాకి, యెలిజాల యాదగిరి, పోతురాజు పెద్దప్రభాకర్, నామ.శంకర్, మేడి సుందర్, పోతురాజు యాదయ్య, వల్లపుదాసు పెద్ద అశోక్, గోలి ప్రభాకర్, వల్లపుదాసు. చంద్రశేఖర్, వల్లపుదాసు నర్సయ్య, వల్లపుదాసు ప్రవీణ్, గోలి మదన్ కుమార్, గోలి సిద్దు, యెలిజాల అఖిల్, సామ. చిన్న వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలులో భారీ అవినీతి

**-కాంగ్రెస్ నేత వెంకట్రామ్ రెడ్డి ఆరోపణ**

కామారెడ్డి, ఏప్రిల్ 12,( తెలంగాణ పత్రిక)

కామారెడ్డి జిల్లాతాడ్వాయి మండలంలోని మక్కల కొనుగోలు కేంద్రాల నిర్వహణలో సొసైటీ సిబ్బంది అడ్డగోలు అవినీతికి పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకట్రాంరెడ్డి ఆరోపించారు. ఆదివారం తాడ్వాయి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా తాడ్వాయి మండలంలో రెండో విడత కొనుగోలు కేంద్రాన్ని తీసుకువస్తే, తనపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని ఆయన మండిపడ్డారు. రైతుల అభ్యర్థన మేరకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు కోసం తాను 20 రోజుల పాటు అధికారుల చుట్టూ తిరిగానని,ఆ సమయంలో అయిన రవాణా ఖర్చు రైతుల ఆమోదంతోనే రూ. 50 వేలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు.కేంద్రం ఏర్పాటు వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందని ఆయన గుర్తు చేశారు. సొసైటీ సిబ్బంది తీరుపై వెంకట్రాంరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మక్కల కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్‌కు రూ. 70 చొప్పున మొత్తం రూ. 12,88,200 రైతుల నుంచి సేకరించారాని తెలిపారు. లారీలు ఆపారనే నెపంతో రూ. 1,53,000 కాజేశారని సిబ్బందే స్వయంగా ఒప్పుకున్నాట్లు తెలిపారు. లోడ్ అయిన మూడు లారీలు ఆగిపోయాయని చెప్పి రైతుల నుంచి మరో రూ. 30,000 వసూలు చేశారని ఆయన ఆరోపించారు. అన్ని ఖర్చులు పోను ఇంకా రూ. 1.83 లక్షలు రికవరీ కావాల్సి ఉందని,



ఈ నిధులు ఎవరెవరి ఖాతాల్లోకి వెళ్లాయో చెప్పే బ్యాంక్ స్టేట్‌మెంట్లు తన వద్ద ఉన్నాయని ఆయన వెల్లడించారు. ఈ లెక్కలను స్పెషల్ ఆఫీసర్ ముందే సిబ్బంది అంగీకరించారని ఆయన అన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో కేజీబీవీల విద్యార్థినుల ఘన విజయం

**-ఇంటర్ ఫలితాల్లో 86% ఉత్తీర్ణత**

**-900 మార్కులపైగా సాధించిన 85 మందికి పైగా బాలికలు**

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 12 ( తెలంగాణ పత్రిక)

జిల్లా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల (కేజీబీవీ) విద్యార్థినులు ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోని కేజీబీవీ విద్యార్థినులు ఉత్తీర్ణత శాతంలో మంచి ప్రదర్శన నమోదు చేశారు.జిల్లాలోని 11 కేజీబీవీలలో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు మొత్తం 509 మంది విద్యార్థినులు హాజరయ్యారు. వీరిలో 438 మంది విద్యార్థినులు విజయవంతంగా ఉత్తీర్ణత సాధించారు. దీంతో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్‌లో మొత్తం 86 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఈ ఫలితాల్లో ప్రత్యేకంగా 85 మందికి పైగా విద్యార్థినులు 900కు పైగా మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుంటూ ఈ స్థాయి మార్కులు సాధించడం పట్ల ఆయా కేజీబీవీల ప్రత్యేక అధికారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో కూడా కేజీబీవీ విద్యార్థినులు మెరుగైన ఫలితాలు సాధించారు. జిల్లాలోని 20 కేజీబీవీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 1024 మంది విద్యార్థినులు హాజరుకాగా, వీరిలో 792 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో ప్రథమ సంవత్సరంలో 77 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైనట్లు జిల్లా పర్యవేక్షణ అధికారిని శోభారాణి వెల్లడించారు. ఈ ఫలితాల్లో 150 మందికి పైగా విద్యార్థినులు 400కు పైగా మార్కులు సాధించడం విశేషంగా నిలిచింది. విద్యార్థినుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శనం, కేజీబీవీ పాఠశాలల ప్రత్యేక బోధనా విధానాల కారణంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని కేజీబీవీ పర్యవేక్షణ అధికారి శోభారాణి పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ విద్యార్థినుల ఈ ప్రతిభను అధికారులు అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. గ్రామీణ బాలికల విద్యలో కేజీబీవీల పాత్ర మరింత బలోపేతమవుతోందని ఈ ఫలితాలు స్పష్టంగా చూపిస్తున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ విజయంతో కేజీబీవీ విద్యార్థినులు ఉన్నత విద్య వైపు ముందడుగు వేస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా బాలికలను ఉన్నత చదువులకు సిద్ధం చేయనున్నట్లు ఆమె తెలిపారు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో 82% నమోదు కాగా, మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 75% ఉత్తీర్ణత శాతం నమోదయినట్లు ఆమె తెలిపారు.

# ఏపీకే ఫైల్స్,తెలియని వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి

**-ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఏపీకే ఫైల్స్,నకిలీ వెబ్సైట్స్ తో జాగ్రత్త**
**-స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటి నూతన పద్ధతులలో మోసం చేస్తున్న సైబర్ మోసగాళ్లు**
**-మోసపోయామని గ్రహించిన వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సంప్రదించాలి**
**-సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ**

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12 సూర్యాపేట:

ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో ప్రజలందరికీ అవగాహన, అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగలమని సూర్యాపేట జిల్లా ఎస్పి కె.నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు,స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియాలని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అదేవిధంగా వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవిస్తుందని, వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు.ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హావర్) లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యంగా వ్యవహరిస్తుందన్నారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్,లోన్ ఫ్రాడ్,యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్,నకిలీ వెబ్సైట్లు,స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు.సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు ముఖ్యంగా



డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీయాలనుకుంటే రాకుండా ఉంటాయని తెలియచేశారు.జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నేరాల పైన విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు.

# ప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే కన్నుమూత

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12

:ప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే (92) తుది శ్వాస విడిచారు.శనివారం సాయంత్రం ఆమె అస్వస్థతకు లోనయ్యారు. ఛాతిలో ఇన్ఫెక్షన్ సోకడంతో ఆమెను ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చేర్పించగా ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆమె కుమారుడు ఆనంద్ భోంస్లే ధ్రువీకరించారు. తన తల్లి అంత్యక్రియలను సోమవారం సాయంత్రం ముంబైలోని శివాజీ పార్క్‌లో నిర్వహిస్తామని చెప్పారు. 1933 లో జన్మించిన ఆశా భోంస్లే పదేళ్ల వయసులో ఒక మరాఠీ సినిమాలో తొలి పాటను పాడారు.ఆ తరువాత దాదాపు ఎనిమిది దశాబ్దాల పాటు తన అద్భుత గాత్రంతో సంగీత ప్రియులను అలరించారు.2023 లో తన 90వ పుట్టిన రోజు సందర్భంగా దుబాయ్‌లో లైవ్ కార్యక్రమంలో ఏకంగా మూడు గంటల పాటు పాడి అభిమానులను ఆశ్చర్యంలో ముంచెత్తారు.సంగీత ప్రపంచంలో ఎనలేని ప్రతిభ కనబరిచిన ఆమె పద్మ విభూషణ్,దాదాసాహెబ్ ఫాల్కే అవార్డులతో పాటు అనేక ఇతర సత్కారాలను అందుకున్నారు. ఆశా భోంస్లే మృతిపై వివిధ రంగాల ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖ గాయని ఆశా భోంస్లే మృతిపై సీఎం రేవంత్ విచారం ప్రముఖ గాయని ఆశా భోంస్లే మరణంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆదివారం ఓ పోస్టు పెట్టారు.ఆ పోస్టులో 'ఆశా భోంస్లే మరణం దేశంలోని సాంస్కృతిక,కళారంగాలకు తీరని లోటు.భారతీయ సంగీత రంగానికి ఆమె అందించిన సేవలు చిరస్మరణీయం.ఆశా కుటుంబ సభ్యులకు, అభిమానులకు,సంగీత ప్రపంచానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఆశా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా' అని అన్నారు. ఆశా భోంస్లే గొంతు అమరం:మంత్రి కోమటిరెడ్డి లెజెండరీ గాయని ఆశా భోంస్లే మరణంపై రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆశా భోంస్లే మరణం కేవలం సినీ రంగానికే




కాకుండా, యావత్ సంగీత ప్రపంచానికి తీరని లోటన్నారు.ఏడు దశాబ్దాలకు పైగా వేల సంఖ్యలో పాటలు పాడి..సంగీత ప్రియులను అలరించిన ఆమె గొంతు అమరం అంటూ కీర్తించారు.ఆశా భోంస్లే శాస్త్రీయ సంగీతం నుంచి పాప్ సాంగ్స్ వరకు,అన్ని భాషల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప గాయని అన్నారు.సంగీత రంగంలో ఆమె సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఆమెను 'దాదాసాహెబ్ ఫాల్కే','పద్మ విభూషణ్' వంటి అత్యున్నత పురస్కారాలతో గౌరవించిందని గుర్తు చేశారు.

## బీసీ బిడ్డ వాకిటి శ్రీహరి మంత్రి అయితే ఓర్వలేక పోతున్న డీకే అరుణ

**-బీసీల జోలికి వస్తే భవిష్యత్తులో రాజకీయంగా భూస్థాపితం చేస్తాం......బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**

మిర్యాలగూడ ప్రతినిధి// ఏప్రిల్ 12:(తెలంగాణ పత్రిక):-



రాజకీయంగా బీసీలు ఎదుగుతున్న వేల కావాలనే దురుద్దేశంతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీ బిడ్డ వాకిటి శ్రీహరి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మంత్రి అయితే ఓర్వలేక మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అభివృద్ధి పేరిట తనకున్న అసూయ,అక్కసు వెల్లగక్కు తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు.సామాన్య కార్యకర్త నుంచి మంత్రిగా ఎదిగిన బీసీ బిడ్డ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ పై ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు.బీసీల జోలికొస్తే రాజకీయంగా భూస్థాపితం చేస్తామని అన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన డీజీపీ శివధర్ రెడ్డి




ఏప్రిల్ 12:(తెలంగాణ పత్రిక):-

మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో కలిసి ప్రారంభించారు.గతంలో ఇక్కడ అడిషనల్ ఎస్పీగా పనిచేసిన శివధర్ రెడ్డి,డీజీపీ హోదాలో తాను పనిచేసిన ప్రాంతానికి వచ్చి పోలీస్ స్టేషన్ ను ప్రారంభించడం విశేషం.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,బెల్లంపల్లి సబ్ కలెక్టర్, పోలీస్ ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పఠనం అలవాటు చేసుకోండి:డీజీపీ శివధర్ రెడ్డి




ఏప్రిల్ 12:(తెలంగాణ పత్రిక):-

కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ గ్రంథాలయాన్ని తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఉన్నత లక్ష్యాల సాధన కోసం యువత పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని కోరారు.ఇన్‌స్టాగ్రామ్,యూట్యూబ్ వంటి యాప్‌లలో సమయాన్ని వృథా చేయకుండా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగుల కోసం ఈ గ్రంథాలయంలో అన్నిరకాల పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉంచామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నీతిక పంత్,ఏఎస్పీ చిత్తరంజన్ ,రెబ్బెన సీఐ సంజయ్,ఎస్సై వెంకటకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎల్కతుర్తి విద్యార్థిని ప్రభంజనం

**-997 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం**

ఏప్రిల్ 12:(తెలంగాణ పత్రిక):-



తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎల్కతుర్తి మండలానికి చెందిన విద్యార్థిని అసాధారణ ప్రతిభ కనబరిచింది. మండలంలోని కేశవపూర్ గ్రామానికి చెందిన తీగల సాయి శ్రేష్ఠిత ఇంటర్మీడియట్ పరీక్షల్లో 1000 మార్కులకు గాను 997 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకును కైవసం చేసుకుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది.రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి గ్రామానికి, మండలానికి పేరు తెచ్చిన సాయి శ్రేష్ఠితను రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. కేశవపూర్ వంటి గ్రామం నుండి వచ్చి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవడం పట్ల స్థానికులు మరియు విద్యార్థిని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి ఆకాంక్షించారు.

## మున్సిపల్ సిబ్బందికి ఉచిత నేత్ర వైద్య శిబిరం

-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభం




ఏప్రిల్ 12:(తెలంగాణ పత్రిక):-

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (GWMC) పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ కార్పొరేషన్ సహకారంతో ఫీనిక్స్ ఫౌండేషన్ మరియు శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి ఆరోగ్యం కూడా సమానంగా ముఖ్యమని పేర్కొన్నారు. కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, ఇటువంటి ఉచిత శిబిరాలు వారికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. శిబిరంలో సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారికి ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాయంపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 12

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా శాయంపేటలో నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి సైడ్ డ్రైన్లు మరియు అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండేళ్లలో ప్రాంతాన్ని పలుమార్లు సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్స్, పాఠశాలలు, దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు మెరుగుపరిచి మోడల్ కాలనీలుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పిస్తూ గత ప్రభుత్వాలు అభివృద్ధికి నిధులు తీసుకురాలేదని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటోందని, భూకబ్జాలను అరికట్టేందుకు కఠిన చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## ఫెయిల్ అవుతానేమోనన్న భయంతో విద్యార్థి ఆత్మహత్య ... మెరిట్ మార్కులతో పాస్

(తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 12




మధిర నియోజక వర్గం బోనకల్ మండల్ ఇంటర్ ఫలితాల వేళ ఖమ్మంలో తీవ్ర విషాదం నెలకొంది. పరీక్షల్లో ఫెయిల్ అవుతాన్న భయంతో ఫస్టియర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. బోనకల్ మండలం రాంపల్లి గ్రామానికి చెందిన గంగదేవుళ్ల అక్షాంత్ ఇటీవల ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రాశాడు. కానీ పరీక్షలు సరిగ్గా రాయలేదని మనస్తాపం చెందాడు. ఈ క్రమంలోనే రెండు రోజుల కింద మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఆదివారం ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలను చెక్ చేయగా అన్ని సబ్జెక్టులు పాస్ కావడం విశేషం. అక్షాంత్‌కు సబ్జెక్టుల వారీగా ఇంగ్లీష్‌లో 67, సంస్కృతంలో 60, మ్యాథ్స్-1లో 40, మ్యాథ్స్-2లో58, ఫిజిక్స్‌లో 49, కెమిస్ట్రీలో 54, ఇంగ్లీష్ ప్రాక్టికల్స్‌లో 19 మార్కులు వచ్చాయి. మొత్తంగా ఫస్టియర్‌లో 470 మార్కులకుగానూ 347 మార్కులు సాధించి బీ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడు. కానీ ఫలితాలు రాకముందే, ఫెయిల్ అవుతాననే భయంతో అక్షాంత్ ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు విలపిస్తున్నారు

# ఇంటర్ ఫలితాల్లో "అల్ఫోర్స్" జయకేతనం

ఏప్రిల్ 12:(తెలంగాణ పత్రిక):-

కరీంనగర్ ప్రధాన కేంద్రంగా కొనసాగుతోన్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు మరో సారి ప్రభంజనాన్ని కొనసాగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులను సాధించి కళాశాలల ఘనతను మరో సారి చాటారు. సీనియర్ ఇంటర్మీడియట్ ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గాను ఈ కళాశాలలకు చెందిన విద్యార్థులు కె. పల్లవి, జి. హైంథవి, డి. ప్రణవి, వై శ్రీ నిత్యలు 996 చొప్పున మార్కులు సాధించి రాష్ట్రంలో అత్యున్నత స్థానంలో నిలిచారు. వీరేగాకుండా15 మంది విద్యార్థులు 995 ఆపై మార్కులు, 202 మంది విద్యార్థులు 990 ఆపైన మార్కులు సాధించి అల్ఫోర్స్ ఘనతను ఘనంగా చాటి చెప్పారు. అలాగే సీనియర్ ఇంటర్మీడియట్ బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను అర్. వైష్ణవి, కె.హారిక, నభిలాతాహేన్, ఎస్. బ్రాహ్మణి, ఎస్. ఐశ్వర్యలు 995 మార్కుల చొప్పున సాధించి రాష్ట్రంలో అగ్రగాములుగా నిలిచారు. మరో 38 మంది విద్యార్థులు 990, ఆపై మార్కులు సాధించారు. ఎంఇసి విభాగంలోను 1000 మార్కులకు గాను కె. మానస 988, మార్కులు సాధించారు. మరో నలుగురు విద్యార్థులు 970, ఆపై మార్కులు సాధించారు. సిఇసి విభాగంలోను 1000 మార్కులకు గాను పి. బావోజ్ఞ 987 మార్కులు సాధించగా, మరో 18 మంది విద్యార్థులు 970 ఆపై మార్కులు సాధించడం విశేషం. జూనియర్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను డి. వినిష, జి. అక్షరలు 469 మార్కుల చొప్పున సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానములో నిలిచారు. మరో 61 మంది విద్యార్థులు 468 ఆపై మార్కులు, 176 మంది విద్యార్థులు 467 ఆపై మార్కులు సాధించి అల్ఫోర్స్ ఖ్యాతిని దశదిశలా చాటారు. బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను ఎస్. జాగృతి, ఏ. హస్విత, ఖాన్సా అలియా, జి. కావ్యశ్రీ అనే విద్యార్థులు 439 మార్కుల చొప్పున సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం సాధించారు. మరో 20 మంది విద్యార్థులు 438 ఆపై మార్కులు, 46 మంది విద్యార్థులు 437 ఆపై మార్కులు, 77 మంది విద్యార్థులు 436 ఆపై మార్కులు సాధించారు. ఎంఇసి విభాగంలో 500 మార్కులకు గాను ఏమ్. మహాలక్ష్మి 493 మార్కులు సాధించగా, సిఇసి విభాగంలో 500 మార్కులకు గాను వి. ధిక్షిత, అనామ్మఫ్రూజ్ 494 చొప్పున మార్కులు సాధించారు. అత్యుత్తమ విద్యాబోధనతోనే విజయసోపానాలు : అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి విద్యార్థులకు అత్యుత్తమ విద్యాబోధనతో తమ విద్యార్థులు సంచలనాత్మక విజయాలు నమోదు చేస్తున్నట్లు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఇంటర్ మీడియట్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించిన సందర్భంగా నగరంలోని విద్యాసంస్థల ప్రధాన కార్యాలయంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన భోధన ద్వారా అద్భుతాలు సృషించవచ్చనడానికి నిదర్శనమే తమ విద్యార్థులు సాధిస్తూ వస్తోన్న ఫలితాలన్నారు. ఇటీవల ప్రకటించబడిన ఐ.ఐ.టి మెయిన్ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుతంగా రాణించారని, రాబోయే నీట్, ఎమ్సెట్ ఫలితాలలో కూడ అఖండ విజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పటిష్ట ప్రణాళికతో విద్యాభోధన, పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఇంతటి ఘనవిజయం సాధించినట్లు తెలిపారు.




## వేవ్ పేరుతో మరో మోసానికి యత్నం-భగ్నం చేసిన నల్లగొండ పోలీస్

-విఐపిఎస్ గ్రూప్ మోసగాళ్ల అరెస్ట్

-నల్గొండ రూరల్ పోలీసుల దూకుడుతో అడ్డుకట్ట

(తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 12 నల్లగొండ






ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో వందల కోట్ల రూపాయలు మోసం చేసిన విఐపిఎస్ గ్రూప్‌కు చెందిన ఏజెంట్లను నల్గొండ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు."వేవ్" అనే కొత్త పేరుతో మళ్లీ ప్రజలను మోసం చేయాలన్న ప్రయత్నాన్ని పోలీసులు సమయానికి అడ్డుకున్నారు.కేసు నంబర్: 64/2025 ఈ కేసులో ఐపీసీ సెక్షన్లు 120(బి),409,420 ఆర్/డబ్ల్యూ 34తో పాటు ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీం (బన్నింగ్) యాక్ట్ సెక్షన్లు 3,4 మరియు ప్రొటెక్షన్ అఫ్ డిపాజిటర్స్ ఫైనాన్సియల్ ఇష్టబ్లిష్మెంట్ యాక్ట్-1999 సెక్షన్ 5 కింద కేసు నమోదు చేశారు.మోసం ఎలా జరిగిందంటే... మహారాష్ట్రలోని పుణెకు చెందిన వినోద్ తుకారాం ఖుటే 2016లో విఐపిఎస్ (వర్చ్యువల్ ఇంటలిజెన్స్ పేమెంట్ సిస్టం) పేరిట వాలెట్ యాప్‌ను ప్రారంభించాడు.తర్వాత దీనిని విఐపిఎస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌గా విస్తరించి,అధిక లాభాలు,క్యాష్ బ్యాక్ ఆఫర్ల పేరుతో ప్రజలను ఆకర్షించాడు.ఏజెంట్లు,ఎగ్జిక్యూటివ్‌లు,డైరెక్టర్ల ద్వారా భారీ స్థాయిలో ప్రచారం చేసి ప్రజల నుండి కోట్ల రూపాయలు వసూలు చేశారు.కానీ, పెట్టుబడులు పెట్టిన వారికి వాగ్దానం చేసిన లాభాలు ఇవ్వకుండా మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. మోసపు పద్ధతులు (మోడస్ ఆపరేండి) ప్రైమ్ మెంబర్‌షిప్:రూ. 1,995 తీసుకుని రోజుకు ఆదాయం, షాపింగ్ పాయింట్లు ఇస్తామని హామీ,రెఫరల్ కమిషన్:చైన్ సిస్టమ్ ద్వారా అధిక కమిషన్లు వస్తాయని మోసం ట్రేడింగ్ స్కీమ్:రూ. 10,000 పైగా పెట్టుబడులకు నెలకు 3-5% లాభాలు అంటూ ఆశ చూపించడం ప్రాపర్టీ డీల్స్:100 నెలల్లో 100% క్యాష్‌బ్యాక్ అంటూ భూములు అమ్మకం మెర్చంట్ అండ్ క్యూఆర్ స్కీమ్:క్యాష్‌బ్యాక్ షేరింగ్ పేరుతో దుకాణాల నుండి డబ్బు వసూలు..ఈ అన్ని పథకాలు పిరమిడ్/మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లుగా పోలీసులు నిర్ధారించారు.మళ్లీ "వేవ్" పేరుతో మోసం ప్రయత్నం ఏప్రిల్ 11న నల్గొండ పట్టణంలోని లక్ష్మి గార్డెన్స్ సమీపంలో సమావేశమై, పాత కస్టమర్లు రూ.1 లక్ష పెట్టుబడి పెడితే పాత డబ్బులు తిరిగి వస్తాయని నమ్మబలికి మళ్లీ మోసం చేయాలని యత్నించారు.సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి 10 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన నిందితులు కానాల లక్ష్మీనారాయణ రావు (హైదరాబాద్),పున్నం బాలకృష్ణ (నకిరేకల్ మండలం),ఉయ్యాల శ్రీనివాస్ (చిట్యాల మండలం), కురాకుల రమేష్ (నల్గొండ), గాజుల మహేష్ (కనగల్ మండలం),కోల కుశలయ్య (నల్గొండ మండలం),మాదగౌని సైదులు (నల్గొండ),ముడుసు ఉమాశంకర్ (కట్టంగూర్ మండలం),ఓరుగంటి శంకర్ (నల్గొండ మండలం),గుడపూరి లింగస్వామి అలియాస్ అఖిల్ (కట్టంగూర్ మండలం). పరారీలో ఉన్న ప్రధాన నిందితులు: వినోద్ తుకారాం ఖుటే (సీఈఓ), సుమిత్ పురాంక్,కళ్యాణ్ చక్రవర్తి,గుమ్మల సత్యనారాయణ,గుమ్మల అభినాష్ గా గుర్తించారు. ప్రజలకు పోలీస్ హెచ్చరిక సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఇలాంటి ఆన్‌లైన్ పెట్టుబడుల్లో పడకూడదని పోలీసులు హెచ్చరిస్తున్నారు."తక్కువ సమయంలో భారీ లాభాలు", "డబ్బు రెట్టింపు" వంటి ప్రకటనలు మోసాలకు సంకేతమని అధికారులు తెలిపారు.పోలీసుల చర్యలకు అభినందనలు తెలిపారు. ఈ కేసును డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో,నల్గొండ టూ టౌన్ సీఐ వి.రాఘవరావు,రూరల్ ఎస్ఐ సైదాబాబు తదితర సిబ్బంది విచారించి నిందితులను అరెస్ట్ చేశారు.వారి పనితీరును ఎస్పీ అభినందించారు.ఆన్‌లైన్ మోసాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం మరింత పెరిగింది. ఆకర్షణీయమైన ఆఫర్ల వెనుక ఉన్న వాస్తవాన్ని గుర్తించకపోతే భారీ నష్టాలు తప్పవు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య






తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12 ఆలేరు

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం,గోలనుకొండ,కొల్లూరు, మందనపల్లి గ్రామాల్లో,ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగులు కేంద్రాలను ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, రైతులు పండించిన వరి ధాన్యాన్ని సరైన ధరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని చెప్పారు. కనీస మద్దతు ధర (ఎం. ఎస్.పి) ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తే రైతులకు న్యాయం జరుగుతుందని, మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించే విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, తూకం యంత్రాలు, గన్నీ సంచులు, రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా,తేమ శాతం సరైన స్థాయిలో ఉంచి తీసుకురావాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని,రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# బిజినెస్

## 25 వేల మంది ఫ్రెషర్లకు అవకాశం..
## వెల్లడించిన టీసీఎస్..




తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12

భారత ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కీలక ప్రకటన చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2026-27) 25 వేల మంది ఫ్రెషర్లను నియమించు కోనున్నట్లు ప్రకటించింది. డిమాండ్‌ను బట్టి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సంస్థ స్పష్టం చేసింది. కాగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలో టీసీఎస్ 44 వేల మంది ఫ్రెషర్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆ సంఖ్యను 25 వేలకు తగ్గించింది. అయినప్పటికీ ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే ఈ ఉద్యోగాలు ఎక్కువనే చెప్పాలి. గత మూడేళ్లుగా కంపెనీ ప్రతి సంవత్సరం కనీసం 40 వేలకు పైగా కొత్తవారిని నియమిస్తోందని, వ్యాపార అవసరాలను బట్టి నియామక వ్యూహాలు మారుతాయని టీసీఎస్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ కృతివాసన్ వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సుమారు 12 వేల మంది ఉద్యోగులను సంస్థ తొలగించింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కారణంగానే వారిని తొలగించినట్టు వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. సీనియర్ స్థాయి ఉద్యోగుల పునర్వ్యవస్థీకరణలో భాగంగానే ఆ తొలగింపులు జరిగినట్టు తెలిపారు. సాధారణంగా ఒక ఫ్రెషర్‌ను పూర్తిస్థాయి ఉద్యోగిగా తయారు చేయడానికి సుమారు 9 నెలల ట్రైనింగ్ అవసరమవుతుందని, అదే ఇతర సంస్థల నుంచి వచ్చిన అనుభవజ్ఞులైతే వెంటనే ప్రాజెక్టుల్లో పనిచేయగలరని కృతివాసన్ చెప్పారు. అవసరాన్ని బట్టి నియామకాల వ్యూహాలు మారుతుంటాయని అన్నారు. కంపెనీలో మంచి పనితీరు కనబరిచే ఉద్యోగులకు కెరీర్ పరంగా ఎలాంటి ఇబ్బందులూ ఉండవని ఆయన స్పష్టం చేశారు.

## ముందస్తు ప్రణాళికతోమలి వయసుకు భరోసా

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12

ఆరు పదుల వయసు నిండేసరికి.. చాలా మందికి సంపాదన ఉండదు. అప్పుడు పని చేసి సంపాదించాలన్నా ఓపిక ఉండదు. శరీరమూ సహకరించక పోవచ్చు. కాబట్టి రిటైరయ్యే సరికి, ప్రతి ఒక్కరికీ ఆర్థిక స్వాతంత్ర్యం తప్పనిసరి. లేకపోతే మలి వయసులో అనారోగ్య సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలు తప్పవు. అయితే బాగా సంపాదించే 35 ఏళ్ల వయసు నుంచే కొద్దిగా ముందు జాగ్రత్తతో వ్యవహరిస్తే మలి వయసులో ఈ ఆర్థిక సమస్యల నుంచి బయటపడవచ్చు.

**స్పష్టమైన రిటైర్మెంట్ లక్ష్యాలు**

పదవీ విరమణ తర్వాత మన జీవన శైలి ఎలా ఉండాలి? కుటుంబం, పిల్లల చదువులు, పెళ్లిళ్లు పూర్తవుతాయా? లేదా? అని ఆలోచించాలి. అందుకు అనుగుణంగా 35వ ఏట నుంచే నాలుగు రాళ్లు పొదుపు చేస్తూ ఆ మొత్తాన్ని చక్కటి రాబడులు ఇచ్చే పెట్టుబడుల్లో పెట్టాలి. ఇక్కడ 'ఖర్చు చేయగా మిగిలింది పొదుపు చేయడం కాదు, పొదుపు చేయగా మిగిలిందే ఖర్చు చేయాలి' అనే వారెన్ బఫెట్ సూత్రాన్ని పాటించడం మంచిది. ఈ పొదుపు, పెట్టుబడుల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే మధ్యలో సరిదిద్దుకునేందుకూ అవకాశం ఉంటుంది. దీనివల్ల 60 ఏళ్ల వయసు వచ్చేసరికి కుటుంబ బాధ్యతలు పూర్తయి హాయిగా మనశ్శాంతితో మలి వయసు జీవితం గడిపేయవచ్చు.

**ప్రస్తుత ఆర్థిక పరిస్థితి పై అంచనా**

మూడు పదుల వయసు వచ్చే సరికి ప్రతి వ్యక్తికీ తన ఆస్తులు, సంపాదన, నెలవారీ ఖర్చులు, ఈఎంఐలు, ఆర్థిక బాధ్యతలపై స్పష్టమైన అవగాహన వస్తుంది. ఈ అంశాల ఆధారంగా రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక అవసరాలను అంచనా వేసుకోవాలి. ఈ లెక్కల కోసం అనేక ఆర్థిక సంస్థలు తమ వెబ్‌సైట్లలో కాలిక్యులేటర్లను కూడా అందుబాటులో ఉంచాయి. ఈ లెక్కలతో పాటు పొదుపు, పెట్టుబడులు, రాబడులు, పన్ను చెల్లింపులకు సంబంధించిన జ్ఞానాన్ని కూడా ప్రతి వ్యక్తి 35 ఏళ్ల వయసు నుంచి పెంచుకోవాలి. బిజినెస్ న్యూస్ పేపర్లు, టీవీ చానళ్లు,వెబ్‌సైట్లు ఇందుకు ఎంతగానో ఉపయోగపడతాయి.

**అత్యవసర నిధి**

జీవితం అనుకున్నట్టు సాగదు. కొన్నిసార్లు అనుకోకుండా లేదా ఊహించకుండా కొన్ని ఖర్చులు ఎదురవుతాయి. అవి ఆరోగ్య సమస్యలు కావచ్చు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి వ్యక్తి తప్పనిసరిగా కుటుంబ సభ్యులు అందరికీ వర్తించేలా టర్మ్ ఇన్సూరెన్స్, తగినంత కవరేజీతో ఆరోగ్య బీమా పాలసీలు కలిగి ఉండాలి. ఇవి లేకపోతే రిటైర్మెంట్ ప్లానింగ్ కూడా తలకిందులవుతుంది. కుటుంబ సభ్యుల్లో ఎవరికి ఎలాంటి ప్రమాదం లేదా ఏదైనా అనుకోని పరిణామం జరిగినా అప్పటి వరకు పొదుపు చేసినదంతా ఆ ఖర్చులకే సరిపోతుంది. అవి కూడా సరిపోక ఒక్కోసారి అప్పులు కూడా చేయాల్సి వస్తుంది.

**నిరంతర సమీక్ష, సర్దుబాటు**

జీవితం ఎప్పటికప్పుడు మారిపోతూ ఉంటుంది. రిటైర్మెంట్ పెట్టుబడులకూ ఇది వర్తిస్తుంది. 35 ఏళ్ల వయసులో పెట్టుబడులు ప్రారంభించినా ఏటా ఆ పెట్టుబడుల పనితీరుని సమీక్షించుకోవాలి. మంచి రాబడులు అందిస్తున్న పెట్టుబడులను కొనసాగిస్తూ నష్టాలు తెచ్చిపెట్టే పెట్టుబడులను వదిలించుకోవాలి. లేకపోతే అసలు లక్ష్య సాధన సాధ్యం కాదు.

**అప్పులు తగ్గించుకోవడం**

రిటైర్మెంట్ ఆర్థిక భద్రత కోసం ప్లాన్ చేసే ప్రతి వ్యక్తీ.. 35 ఏళ్ల వయసు వచ్చేసరికి అప్పులు, ఈఎంఐల వంటి చెల్లింపులను గణనీయంగా తగ్గించుకోవాలి. ముఖ్యంగా క్రెడిట్ కార్డులపై చేసిన రుణ కొనుగోళ్లు, వ్యక్తిగత రుణాల ఈఎంఐలు. లేకపోతే సంపాదించేదంతా ఈఎంఐలు, వడ్డీల చెల్లింపులకే పోతుంది. రిటైర్మెంట్ ప్లానింగ్‌కు అంటూ ఏమీ ఉండదు.

**తెలివిగా పెట్టుబడులు**

రిటైర్మెంట్ పెట్టుబడులు కూడా తెలివిగా ఉండాలి. మార్కెట్లో ఎన్ని ఆటుపోట్లు వచ్చినా స్మాల్ క్యాప్ లేదా ఫ్లెక్సీ క్యాప్ మ్యూచువల్ ఫండ్ పథకాలు దీర్ఘకాలంలో మదుపరులకు మంచి రాబడులు పంచుతున్నాయి. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని మంచి ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్ సలహాతో క్రమానుగత పెట్టుబడి (సిప్) పద్ధతిలో ఈ పథకాల్లో 35 ఏళ్ల వయసు నుంచే పెట్టుబడులు ప్రారంభించడం మంచిది. స్టాక్ మార్కెట్లో ఆటుపోట్లు సహజం. ఈ పథకాల పై రాబడులు మార్కెట్ పనితీరును బట్టే ఉంటాయి. కాబట్టి నెల నెలా పొదుపు చేసే మొత్తంలో 60 నుంచి 65 శాతానికి మించకుండా ఈ పథకాల్లో మదుపు చేయడం మంచిది.

**రిస్క్ కొద్దీ రాబడులు**

పిండి కొద్దీ రొట్టె అంటారు. రిటైర్మెంట్ పొదుపు, పెట్టుబడులకు కూడా ఇది వర్తిస్తుంది. ఎంత ఎక్కువ నష్ట భయానికి (రిస్క్) సిద్ధపడితే, అంత రాబడులకు అవకాశం ఉంటుంది. మీ నష్టభయాన్ని బట్టి ఈక్విటీ షేర్లు, బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బంగారం, వెండి, రియల్ ఎస్టేట్ రంగాల్లో మదుపు చేయండి. ఉద్యోగులైతే స్థిర ఆదాయ పథకాలైన ఈపీఎఫ్, పీఎఫ్, పీపీఎఫ్, ఎన్‌పీఎస, సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్ఎస్) వంటి పథకాల్లో మదుపు చేయవచ్చు. ఈ పథకాల్లో పెట్టే పెట్టుబడుల కు పెద్దగా రిస్క్ ఉండదు. ఈ పథకాల్లో పెట్టుబడులు బ్యాంకు ఎఫ్‌డీల కంటే కొద్దిగా అధిక రాబడులే ఇస్తాయి. పైగా పాత పన్ను విధానంలో ఈ పథకాల్లో పెట్టే పెట్టుబడులకు పన్ను మినహాయింపు కూడా ఉంది. స్వయం ఉపాధిలో ఉండి రిటైర్మెంట్ తర్వాత స్థిర ఆదాయాన్ని ఆశించే వ్యక్తులైతే బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పీపీఎఫ్, ఎన్‌పీఎస్, ఎస్‌సీఎస్ఎస్ వంటి పథకాల్లో మదుపు చేయడం మంచిది. మరింత రిస్క్ తీసుకునే సామర్థ్యం ఉంటే నేరుగా మంచి కంపెనీల షేర్లు, చక్కటి పనితీరు కనబరుస్తున్న మ్యూచువల్ ఫండ్స్ అందించే ఈక్విటీ, డెట్, బ్యాలెన్స్‌డ్ లేదా మల్టీ అసెట్ ఫండ్స్‌లోనూ ఇన్వెస్ట్ చేయవచ్చు. అయితే ఈ పథకాలపై బడులు మార్కెట్ స్థితిగతుల ను బట్టి ఉంటాయనే విషయం మర్చిపోకూడదు. అన్ని గుడ్లు ఒకే బుట్టలో పెట్టకూడదన్న సామెత రిటైర్మెంట్ పెట్టుబడులకూ వర్తిస్తుంది. మూడు పదుల వయసులో పెట్టుబడులు ప్రారంభిస్తారు కాబట్టి, కొద్దిగా రిస్క్ ఉన్నా దీర్ఘకాలంలో అధిక రాబడులకు అవకాశం ఉన్న ఈక్విటీ షేర్లు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో ముందు ఇన్వెస్ట్ చేయాలి. తర్వాత రిటైర్మెంట్ దగ్గరపడే కొద్దీ స్థిర ఆదాయ పథకాలపై దృష్టి పెట్టాలి.

## హైదరాబాద్‌లో కపిల్ దేవ్‌తో గంటా శ్రీనివాసరావు భేటీ..
## ఆసక్తికర విషయాలు వెల్లడి

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12



భారత జట్టుకు తొలిసారి ప్రపంచకప్ అందించిన క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్‌తో టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో గంటా శ్రీనివాసరావు.. కపిల్ దేవ్‌ను విశాఖపట్నం రావాల్సిందిగా ఆహ్వానించగా, ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలోనే తాను విశాఖ వస్తానని కపిల్ హామీ ఇచ్చినట్టు గంటా వెల్లడించారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ విందు సమావేశంలో ప్రముఖ దర్శకుడు శివ కొరటాల, ఇతర మిత్రులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదాపు 43 ఏళ్ల నాటి క్రికెట్‌తో పాటు, ప్రస్తుత తరం ఆట గురించి సుదీర్ఘంగా చర్చించుకున్నామని గంటా తెలిపారు. కపిల్ దేవ్ తన క్రికెట్ జీవితంలోని మధుర స్మృతులను పంచుకున్నారని పేర్కొన్నారు. ఈ భేటీలో రాజకీయ అంశాలు కూడా చర్చకు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి గురించి కపిల్ దేవ్‌కు వివరించినట్టు గంటా శ్రీనివాసరావు తన ప్రకటనలో తెలిపారు. విశాఖ నగరం తనకు కూడా ఎంతో ఇష్టమని కపిల్ దేవ్ చెప్పారని గంటా వివరించారు. బీచ్ సిటీ పర్యటన కోసం ఎదురుచూస్తున్నానని, త్వరలోనే అక్కడి గోల్ఫ్ కోర్స్‌ను సందర్శిస్తానని కపిల్ హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.

## గానకోకిల ఆశా భోంస్లే కన్నుమూత... క్రికెట్ ప్రపంచం ఘన నివాళి


తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12



భారతీయ సంగీత ప్రపంచంలో తీవ్ర విషాదం నెలకొంది. తన అద్భుతమైన స్వరంతో కొన్ని తరాలను ఉర్రూతలూగించిన ప్రఖ్యాత గాయని, గానకోకిల ఆశా భోంస్లే (92) ఆదివారం ముంబైలో తుదిశ్వాస విడిచారు. శనివారం అనారోగ్యంతో బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరిన ఆమె, చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఈ విషయాన్ని మహారాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి ఆశిష్ షెలార్ ఆసుపత్రి వెలుపల ప్రకటించారు. ఆమె అంత్యక్రియలను సోమవారం సాయంత్రం 4 గంటలకు శివాజీ పార్క్‌లో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆశాజీ మరణవార్తతో యావత్ దేశంతో పాటు భారత క్రికెట్ ప్రపంచం శోకసంద్రంలో మునిగిపోయింది. ఆమెతో తమకున్న అనుబంధాన్ని, ఆమె పాటలతో పెనవేసుకున్న జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ పలువురు క్రికెట్ ప్రముఖులు నివాళులర్పించారు. క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ సోషల్ మీడియాలో స్పందించారు. తన ట్వీట్ లో "భారతదేశానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంగీత ప్రియులకు ఇది చాలా విషాదకరమైన రోజు. మాకు, ఆశా అక్కయ్య కుటుంబ సభ్యురాలి వంటివారు. ఈ రోజు మేం అనుభవిస్తున్న లోటును వర్ణించడానికి మాటలు సరిపోవడం లేదు. ఒక్క క్షణం గుండె నిశ్శబ్దంగా మారిపోతుంది, మరుక్షణమే ఆమె మనందరికీ బహుమతిగా ఇచ్చిన లెక్కలేనన్ని మధుర గీతాల్లోకి మనసు ప్రయాణిస్తుంది. కాలమే ఆగిపోయినట్టు అనిపిస్తోంది. అయినా, ఆమె శాశ్వతమైన పాటల ద్వారా ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారు. మా జీవితాలను ఆత్మీయత, హుందాతనం, మరపురాని సంగీతంతో నింపినందుకు ధన్యవాదాలు తాయ్. మాటల్లో చెప్పలేనంతగా మిమ్మల్ని మేం మిస్ అవుతాం, ఆశా అక్కయ్యా!" అని విచారం వ్యక్తం చేశారు. భారత జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందిస్తూ.. "లెజెండరీ ఆశా భోంస్లే జీ మృతి వార్త నన్ను కలచివేసింది. ఆమె గానంలోని గాంభీర్యం, అసమాన ప్రతిభ మన జ్ఞాపకాలలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి" అని ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్, "ఆమె పాటలు వింటూనే పెరిగాను. ఆమె స్వరం ఎప్పటికీ నిత్య నూతనమే. ఆశా భోంస్లే జీ చిరస్థాయిగా నిలిచిపోతారు. ఓం శాంతి" అని పేర్కొన్నాడు. మాజీ పేసర్ జులన్ గోస్వామి, "ఆశా భోంస్లే జీ మరణవార్త విని తీవ్ర దుఃఖానికి గురయ్యాను. ఆమెది కేవలం స్వరం కాదు, తరతరాలను తాకిన ఓ భావోద్వేగం.

# స్పోర్ట్స్

## డగౌట్‌లో ఫోన్ వాడకం.. విచారణకు బీసీసీఐ ఆదేశం..
## రాజస్థాన్ మేనేజర్ పై వేటు తప్పదా




తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12

ఐపీఎల్ 2026 సీజన్‌లో ఒక అనూహ్య వివాదం తెరపైకి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్ జట్టుకు సుదీర్ఘకాలంగా టీమ్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్న రోమీ భిందర్, ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి చిక్కుల్లో పడ్డారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో శుక్రవారం గువాహటిలో జరిగిన మ్యాచ్ సందర్భంగా ఈ సంఘటన చోటుచేసుకుంది. మ్యాచ్ జరుగుతున్న సమయంలో రాజస్థాన్ రాయల్స్ డగౌట్‌లో యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ పక్కన కూర్చున్న రోమీ భిందర్, తన మొబైల్ ఫోన్ ఉపయోగిస్తున్న దృశ్యాలు టీవీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయ్యాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో బీసీసీఐ వెంటనే స్పందించింది. ఒక బీసీసీఐ ఉన్నతాధికారి ఒకరు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. "భిందర్ కచ్చితంగా ప్లేయర్స్ అండ్ మ్యాచ్ అఫీషియల్స్ ఏరియా నిబంధనలను ఉల్లంఘించారు. మ్యాచ్ సమయంలో డగౌట్‌లో సెల్‌ఫోన్ల నిషేధం" అని ఆయన తెలిపారు. ఐపీఎల్ 2026 నిబంధనల ప్రకారం, టీమ్ మేనేజర్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఫోన్ ఉపయోగించవచ్చు కానీ, డగౌట్‌లో మాత్రం వాడటానికి అనుమతి లేదు. ఫ్రాంచైజీ ప్రారంభమైనప్పటి నుంచి జట్టుతో అనుబంధం ఉన్న భిందర్‌కు ఈ యాంటీ-కరప్షన్ నిబంధనల గురించి పూర్తిగా తెలిసి ఉంటుందని, అయినా ఇలా ప్రవర్తించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయం పై బీసీసీఐ యాంటీ కరప్షన్ యూనిట్ (ఏసీయూ) విచారణ చేపట్టనుంది. విచారణ పూర్తయ్యాక ఏసీయూ హెడ్‌కు నివేదిక సమర్పించనున్నారు. ఆ నివేదిక ఆధారంగా భిందర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది ఐపీఎల్ పాలక మండలి నిర్ణయిస్తుంది. ఇది అనుకోకుండా జరిగిన తప్పిదమైనా, నిబంధనల ఉల్లంఘన కావడంతో చర్యలు తప్పవని బోర్డు వర్గాలు చెబుతున్నాయి.

## ఆసుపత్రిలో ప్రముఖ గాయని ఆశా భోంస్లే.. స్పందించిన ప్రధాని మోదీ



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12

ప్రముఖ సినీ గాయని, 92 ఏళ్ల ఆశా భోంస్లే అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం ఆమెను ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. తీవ్రమైన అలసట, ఛాతీలో ఇన్ఫెక్షన్ కారణంగా నిన్న ఆమెను ఆసుపత్రిలో చేర్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆశా భోంస్లే మనవరాలు, గాయని అయిన జానై భోంస్లే ఈ విషయాన్ని ధ్రువీకరించారు. "మా నాయనమ్మ తీవ్రమైన అలసట, ఛాతీ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. అందుకే ఆసుపత్రిలో చేర్చాం. ప్రస్తుతం ఆమెకు చికిత్స కొనసాగుతోంది. దయచేసి మా ప్రైవసీని గౌరవించండి. అంతా బాగుంటుందని ఆశిస్తున్నాం. త్వరలోనే సానుకూల అప్‌డేట్‌తో మీ ముందుకు వస్తాం" అని ఆమె వివరించారు.

### ఆశా భోంస్లే త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను: ప్రధాని మోదీ

ఈ విషయం తెలిసిన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఆశా భోంస్లే ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "ఆశా భోంస్లే గారు ఆసుపత్రిలో చేరారని తెలిసి చాలా ఆందోళన చెందాను. ఆమె మంచి ఆరోగ్యంతో, త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని మోదీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఆశా భోంస్లేకి చికిత్స కొనసాగుతోంది.

# ఆశా భోంస్లే మృతి పట్ల చిరంజీవి, కమల్ హాసన్, మోహన్ బాబు స్పందన

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12



భారతీయ సంగీత ప్రపంచంలో తనకంటూ ఓ సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ప్రముఖ గాయని ఆశా భోంస్లే (92) కన్నుమూశారు. ఆదివారం ముంబైలోని తన నివాసంలో ఆమె తుదిశ్వాస విడిచారు. ఆమె మరణ వార్తతో భారతీయ సినీ పరిశ్రమ శోకసంద్రంలో మునిగిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులతో పాటు పలువురు సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా నివాళులర్పిస్తున్నారు. దక్షిణాది తారలు చిరంజీవి, కమల్ హాసన్, జూనియర్ ఎన్టీఆర్, మోహన్ బాబు, విక్రమ్ ప్రభు వంటి వారు సోషల్ మీడియా వేదికగా ఆమెకు కన్నీటి నివాళులు అర్పించారు. మెగాస్టార్ చిరంజీవి 'ఎక్స్' వేదికగా ఆశా భోంస్లేకు భావోద్వేగ నివాళి అర్పించారు. "ఆశా భోంస్లే గారి గొంతు భారతీయ సినిమాకు తరతరాలుగా నిలిచిపోయే ఓ అపురూపమైన తోడు. ఎన్నో భావోద్వేగాలను పలికించింది. ప్రతి పాటలోనూ ఆమె చూపిన అప్రయత్నమైన శైలి, వైవిధ్యం నన్ను ఎప్పుడూ ఆకట్టుకునేవి. భారతీయ సినిమా భర్తీ చేయలేని గొంతుకలలో ఒకదాన్ని కోల్పోయింది. ఆమె కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. ఓం శాంతి" అని చిరంజీవి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రముఖ నటుడు కమల్ హాసన్ కూడా 'ఎక్స్'లో ఒక వీడియో క్లిప్ పోస్ట్ చేసి హిందీలో నివాళి అర్పించారు. మలయాళ దర్శకుడు ప్రియదర్శన్, "ఆశా జీ, మిమ్మల్ని కోల్పోవడం నాకు వ్యక్తిగతంగా అనిపిస్తోంది. ఎందుకంటే మీ గొంతు నా చిత్రాలను ఆశీర్వదించింది" అని ఇన్స్టాగ్రామ్‌లో రాశారు. మలయాళ నటుడు, కేంద్ర మంత్రి సురేష్ గోపి స్పందిస్తూ, "హద్దులు దాటిన గొంతుక ఆమెది. ఆమె లేని లోటు భారతీయ సినిమాకు, సంగీత ప్రపంచానికి తీరనిది" అని పేర్కొన్నారు. ఈ వార్త తెలిసిన వెంటనే స్పందించిన జూనియర్ ఎన్టీఆర్, "ఆశా భోస్లే గారి మరణ వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. దశాబ్దాలుగా భారత సినిమాకు ఆమె మాయా గాత్రం గుండెచప్పుడులా నిలిచింది. ఆమె వారసత్వం తరతరాలకు నిలిచిపోతుంది. ఆమె కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. ఓం శాంతి," అని తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. సీనియర్ నటుడు మోహన్ బాబు స్పందిస్తూ, "ఆశా భోస్లే గారితో ఒక శకం నిశ్శబ్దంగా ముగిసింది. ఆమె గొంతు కేవలం సంగీతం కాదు, మన జీవితంలోని ప్రతి దశలో మనతో ఉన్న భావోద్వేగం. తరతరాల హృదయాలను ఆమెలా స్పృశించిన కళాకారులు అరుదు. ఆమె గాత్రం శాశ్వతంగా నిలిచిపోతుంది," అని పేర్కొన్నారు. నటుడు విష్ణు మంచు కూడా, "మనం ఆశా భోస్లే గారి పాటలను కేవలం వినలేదు.. వాటితో జీవించాం. ఇది పూడ్చలేని లోటు," అని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళ నటుడు విక్రమ్ ప్రభు తన కుటుంబంతో ఆశా భోస్లేకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "ఆశా గారు మమ్మల్ని ఎంతో ప్రేమగా పలకరించేవారు. ఆమె మా కుటుంబ సభ్యురాలు. చెన్నై వచ్చినప్పుడల్లా మా తాత శివాజీ గణేశన్ ఇంట్లోనే ఉండేవారు" అని తెలిపారు. ఆస్కార్ విజేత సౌండ్ డిజైనర్ రసూల్ పూకుట్టి కూడా ఆమెకు నివాళులు అర్పించారు.

## 'జన నాయగన్' లీక్.. మాకేం సంబంధం లేదన్న సెన్సార్ బోర్డ్

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12



దళపతి విజయ్ నటిస్తున్న 'జన నాయగన్' సినిమా లీకేజీ వ్యవహారంలో తమ ప్రమేయం ఉందంటూ వస్తున్న ఆరోపణలను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) ఖండించింది. ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, అవాస్తవమని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) మహారాష్ట్ర అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా సీబీఎఫ్‌సీ ఒక ప్రకటన విడుదల చేసింది. 'జన నాయగన్' సినిమా డిజిటల్ సినిమా ప్యాకేజీ (డీసీపీ)ని మార్చి 17నే ముంబైలో నిర్మాతలకు అప్పగించామని, అప్పటి నుంచి అది వారి వద్దే ఉందని సీబీఎఫ్‌సీ తెలిపింది. సినిమా కంటెంట్ పాస్‌వర్డ్ ప్రొటెక్టెడ్ అని, దానికి సంబంధించిన కీ డెలివరీ మెసేజ్ (కేడీఎం) కేవలం నిర్మాత వద్ద మాత్రమే ఉంటుందని వివరించింది. ఆ కీ లేకుండా సినిమాను చూడటం గానీ, యాక్సెస్ చేయడం గానీ సాధ్యం కాదని పేర్కొంది. ఇటీవల 'జన నాయగన్' సినిమాకు సంబంధించిన కొన్ని కీలక సన్నివేశాలు ఆన్‌లైన్‌లో లీక్ కావడం తీవ్ర దుమారం రేపింది. కొంత కాలంగా సెన్సార్ బోర్డుతో ఉన్న విభేదాల కారణంగా ఈ సినిమా విడుదల వాయిదా పడుతూ వస్తోంది. ఈ నేపథ్యంలోనే లీకేజీ వెనుక సీబీఎఫ్‌సీ హస్తం ఉందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ పైరసీ ఘటనను రజనీకాంత్, కమల్ హాసన్, చిరంజీవి, రిషబ్ శెట్టి, విజయ్ దేవరకొండ వంటి పలువురు సినీ ప్రముఖులు తీవ్రంగా ఖండించారు. విజయ్‌కు, చిత్ర బృందానికి తమ మద్దతు ప్రకటించారు. మరోవైపు చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. లీకైన కంటెంట్‌ను చూడటం, షేర్ చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించింది. వాట్సాప్, టెలిగ్రామ్ వంటి ఏ మాధ్యమంలోనూ ఈ క్లిప్స్‌ను సర్క్యులేట్ చేయవద్దని కోరింది.

## మరో ఆసక్తికర కథతో తిరువీర్.. 'పాపం ప్రతాప్'

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12




'మసూద', 'పరేషాన్', 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్'వంటి విభిన్న చిత్రాలతో నటుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ హీరో తిరువీర్, ఇప్పుడు 'పాపం ప్రతాప్' అనే మరో ఆసక్తికరమైన చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ నెల 17న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఇది ఒక సామాన్య యువకుడి జీవితంలో జరిగే వింతైన, వినోదాత్మకమైన సంఘటనల చుట్టూ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. టైటిల్‌కు తగ్గట్టుగానే ప్రతాప్ అనే హీరో పాత్ర పడే కష్టాలు, అతడి చుట్టూ ఉండే పరిస్థితులు ప్రేక్షకులలో నవ్వులు పూయిస్తూనే, కథపై ఆసక్తిని పెంచుతున్నాయి. తన సహజమైన నటనతో ఆకట్టుకునే తిరువీర్, ఈ సినిమాలో కూడా తనదైన శైలిలో మెప్పించనున్నట్లు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ట్రైలర్‌లోని విజువల్స్, నేపథ్య సంగీతం సినిమా మూడ్‌ను చక్కగా ప్రతిబింబించాయి. కేవలం వినోదమే కాకుండా కథలో ఏదో బలమైన అంశం కూడా ఉందని ట్రైలర్‌ను బట్టి చెప్పొచ్చు. ఏ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్‌పై రాకేశ్ రెడ్డి గడ్డం, రుద్రదేవ్ మాదిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎస్.పీ దుర్గ నరేశ్ దర్శకత్వం వహిస్తుండగా, పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటిస్తున్నారు.

## 'శివాజీ సృష్టించిన చీర'.. మీడియా పై అనసూయ సెటైర్.. మళ్లీ రాజుకున్న వివాదం

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12



నటుడు శివాజీ, యాంకర్ అనసూయ భరద్వాజ్ మధ్య కొద్దిరోజులుగా సద్దుమణిగినట్లు కనిపించిన వస్త్రధారణ వివాదం మళ్లీ రాజుకుంది. అనసూయ తాజాగా చీరకట్టులో కనిపించడంపై ఓ మీడియా సంస్థ పెట్టిన క్యాప్షన్‌కు ఆమె ఇచ్చిన ఘాటు సమాధానం ఈ వివాదాన్ని మళ్లీ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మార్చింది. తనదైన శైలిలో వ్యంగ్యంగా స్పందిస్తూ అనసూయ పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది.

### అసలేం జరిగిందంటే..!

ఇటీవల అనసూయ తన భర్తతో కలిసి సాంప్రదాయబద్ధంగా పట్టుచీరలో ఉన్న వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ వీడియోను ఓ న్యూస్ ఛానల్ తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేస్తూ, "శివాజీ దెబ్బతో పట్టుచీరలో తిరుగుతున్న అనసూయ" అంటూ ఓ క్యాప్షన్ జోడించింది. ఈ పోస్ట్ అనసూయ దృష్టికి వెళ్లడంతో ఆమె తీవ్రంగా స్పందించారు. ఆ మీడియా కథనాన్ని ఉద్దేశిస్తూ అనసూయ వ్యంగ్యంగా బదులిచ్చారు. "తప్పు తప్పు.. 'శివాజీ సృష్టించిన చీర అనే వస్త్రాన్ని ధరించి తిరుగుతున్న అనసూయ' అని కదా హెడ్డింగ్ ఉండాలి. ఎందుకంటే అంతకుముందు మేమంతా అసలు చీరలే కట్టుకోలేదు" అంటూ సెటైరికల్ కౌంటర్ ఇచ్చారు. ఈ పోస్ట్ పెట్టిన కొద్దిసేపటికే ఆమె కామెంట్ సెక్షన్‌ను లాక్ చేశారు. దీంతో నెటిజన్లు స్పందించే అవకాశం లేకుండా పోయింది.

## వివాహం తర్వాత మళ్లీ షూటింగ్‌కు విజయ్-రష్మిక...
# 'రణబాలి' సెట్స్ పై సంబరాలు

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 12




వివాహ బంధంతో ఒక్కటైన తర్వాత నూతన దంపతులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మళ్లీ కెమెరా ముందుకు వచ్చారు. తాము కలిసి నటిస్తున్న 'రణబాలి' సినిమా షూటింగ్‌లో ఈ జంట పాల్గొంది. పెళ్లి తర్వాత తొలిసారి సెట్స్‌లో అడుగుపెట్టిన వీరికి చిత్ర యూనిట్ ఘనంగా స్వాగతం పలికి, సంబరాలు జరిపింది. బొకేలు ఇచ్చిన యూనిట్ సభ్యులు విషెస్ తెలిపారు. అంతేకాదు, కొత్త జంటతో కేక్ కట్ చేయించి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' చిత్రాల తర్వాత విజయ్, రష్మిక కాంబినేషన్‌లో వస్తున్న మూడో చిత్రమిది. వీరి పెళ్లి తర్వాత కలిసి నటిస్తున్న మొదటి సినిమా కావడంతో దీనిపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా, టీ-సిరీస్ సమర్పిస్తోంది. పాన్-ఇండియా స్థాయిలో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. 19వ శతాబ్దపు రాయలసీమ చారిత్రక సంఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో విజయ్ 'రణబాలి' అనే శక్తిమంతమైన పాత్రలో కనిపించనుండగా, రష్మిక 'జయమ్మ' పాత్రను పోషిస్తోంది. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన కీలక షెడ్యూల్‌ను రాయలసీమ ప్రాంతంలో పూర్తి చేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143